THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	,, 14-00
3 నెలలకు	,, 7-00
విడిగా కాపీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి 18 సంచిక 251 | హైదరాబాదు శుక్రవారం 24 సెప్టెంబర్ 1965 4 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రిజిస్టరు నెం. 92

100158

గుంతకల్-బెంగుళూర్ లైనును బ్రాడ్‌గేజ్‌గా మార్చే ప్రతిపాదన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23

గుంతకల్-బెంగుళూర్ మీటర్ గేజ్ రైలుమార్గాన్ని బ్రాడ్ గేజ్‌గా మార్చే అంశాన్ని ప్రస్తుతం ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నదని, అవసరమైనప్పుడు సరేనని అరిపించ బడుతుందని నేడు రాజ్యసభలో రైల్వే శాఖ డిప్యూటిమంత్రి శ్రీ శ్యాంనాథ్ ముల్కాగోవిందరెడ్డికి సమాధానమిస్తూ మీ ఇద్దారు నాల్గో ప్రణాళికలో అవకాశాలు లేకందువల్ల మైసూర్ ప్రభుత్వం ప్రతిపాదించిన ఇతర కొత్త రైలుమార్గాలను కేంద్రప్రభుత్వం పరిశీలించక పోవచ్చునని శ్రీ శ్యాంనాథ్ వివరించారు.

తరిగి పాకిస్థాన్ దాడికి తలపడితే గట్టి దెబ్బ తీస్తాం

చైనాపమాదం ఇంకా పొంచి ఉన్నదని ప్రధాని శాస్త్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెం 28

భారతదేశంలో అంతర్భాగమగు జమ్మూ-కాశ్మీర్‌పైగాని లేక ఏ ఇతర భారతభూభాగంపైనగాని పాకిస్తాన్ తిరిగి దాడినిప్రారంభిస్తే పూర్తిబలంతో మనం ఎదుర్కొని గట్టిదెబ్బ తీయగలమని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేటిరాత్రి ప్రకటించారు.

దేశరక్షణకు సంబంధించి ఇది మన దృఢవిధానమని పూర్తివిశ్వాసంతో ఈ విధానాన్ని అమలు పరచగలమని ప్రధాని స్పష్టంచేశారు; ఈ విషయమై తప్పుడు అంచనాలకు తావులేదన్నారు.

దేశప్రజల నుద్దేశించి నేటిరాత్రి ప్రధాని చేసిన రేడియో ప్రసంగములో బ్లాక్‌ఔటు ఎత్తివేసినంతమాత్రాన శాంతి ఉదయించినదని ఇక ప్రమాదము లేదని పొరపాటు పడగూడదని సదా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

పాక్ అధ్యక్షులు అయూబ్ ఖాన్ జగడమాడేతత్వాన్ని ప్రస్తావిస్తూ భారతదేశం ఉభయ రాజ్యాలమధ్య శాంతి నెలకొనాలని కాంక్షిస్తున్నా వాస్తవాలను మనం విస్మరించలేమని భారతదేశంపట్ల పాకిస్తాన్‌కుగల చెడు తలంపులు ఎన్నటికీ నెగ్గబోవని శ్రీ శాస్త్రి అన్నారు.

మన పంచవర్ష ప్రణాళికను ఇప్పటి అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని మలచుకొనాలని అన్నివిషయాలలో స్వయం ఆధారితంగా ఉండటానికి ప్రయత్నించాలని మన జాతిజలమే మనకు శ్రీరామరక్ష అని హెచ్చరించారు.

చైనా దురాక్రమణ ప్రమాదము మనకు తొలగిపోలేదని భవిష్యత్తులో చైనావారు ఏమి చేయదలచేది ఎవరూ ఊహించజాలరని, చైనా-పాకిస్తాన్లలో ఏవైపునుండి ఎట్టిప్రమాదము వచ్చినా దానిని ఎదుర్కొని మనజాతి సదా సర్వ సన్నద్ధముగా ఉండాలన్నారు వీరు. పొరరక్షణ ఏర్పాట్లను తీర్థశాల ప్రాతిపదికపై చేపుకొనడం అవసరంగా మారినదని ముఖ్యంగా సరిహద్దుప్రాంతాల రక్షణ గూర్చి ఎక్కువ జాగ్రత్త వహించాలని ప్రధాని శ్రీశాస్త్రి తెలిపారు

పాకిస్తాన్‌తో పొత్తుకలవిన రాజ్యాలు తప్పనిసరి ప్రపంచ రాజ్యాలు పాకిస్తాన్ ప్రారంభించిన శత్రుచర్యలనుండి స్వీయరక్షణార్థం భారతదేశం పోరాడవలసి వచ్చిందని గ్రహించాయని శాంతిపట్ల భారత విశ్వాసం అచంచలమైనదని, శాంతిపట్ల విశ్వాసమనగా మనను మనం రక్షించుకొనడానికి ఆయుధాలనేపట్టుమనికాదని అన్నారు ప్రధాని.

మన సైనికులకు జనరల్ చౌధురి అభినందనలు

పశ్చిమపాకిస్తాన్‌లోని అగ్రస్థావరాల సందర్శన

న్యూఢిల్లీ, సెప్టెం 28

భారతసైనికదళాల అధిపతి జనరల్ జె. ఎన్. చౌధురి పశ్చిమపాకిస్తాన్‌లోని అగ్రప్రాంతాలకువెళ్ళి ఇటీవల పోరాటములో మనసైనికులు ప్రదర్శించిన అపూర్వ ధైర్యసాహసాల ప్రశంసించారు. భారత సైనిక వీరులకు అభినందనలు తెలిపారు.

జనరల్ చౌధురి ఇచ్చిగోల్ శాఖ ప్రాంతంలోగల అగ్రస్థావరం డోగాయికివెళ్ళి సైనిక అధికారులతో కరచాలనం చేసి బాగా పనిచేశారని ప్రశంసల అందజేశారు. జనరల్ చౌధురి అమృతసర్ సులాహోర్ విభాగంలోని వార్ రంగంలోని ప్రాతీయ సైనికకార్యాలయాన్ని దర్శించారు.

జమ్మూలో ఝూంగర్ వైపు సాయుధ పాకిస్తానీల ప్రవేశం

జమ్మూ, సెప్టెం 28

యుద్ధవిరమణ జరిగినతర్వాత సాయుధపాకిస్తానీలు ఖాకీ డ్రెస్‌లలో ఇక్కడికి 89 మైళ్ళ దూరములోగల ఝూంగర్‌కు ఉత్తరంగా యుద్ధవిరమణ రేఖనుదాటి కొందరాల తర్వాత ప్రారంభించారని అధికారికంగా సమాచారం అందినది. ఇక్కడి సమితిబృందానికి భారతసైన్యం సాయుధపాకిస్తానీల వెంటనే ఉపసంహరించుకొనమని పాక్ సైనికఅధికారులకు తెలుపమని కోరింది.

రెవిన్యూ శాఖ కార్యదర్శి సి. శేషగిరి రావు మృతి

హైదరాబాదు, సెప్టెంబర్ 28

రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ శాఖ కార్యదర్శి సి. శేషగిరిరావు నేటి సాయంత్రం ఉస్మానియా ఆస్పత్రిలో అనుమానాస్పదంగా కొంత కాలంగా వీరు వ్యాధిగ్రస్తులుగా ఉండిరి.

శ్రీ శేషగిరిరావు వయస్సు 54 సంవత్సరాలు, వీరు రెవెన్యూ శాఖ కార్యదర్శిగా నియమింపబడక పూర్వం పరిశ్రమల శాఖ జాయింట్ సెక్రటరీ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా పని చేశారు. వీరికి ముగ్గురు కుమారులు ముగ్గురు కూతుళ్లు భార్య కలరు రేపు ఉదయం 8 గంటలకు వారి అంత్యక్రియలు జరుగుతాయి. శ్రీ రావు మరణ పదించారన్న వార్త తెలియగానే రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఆస్పత్రికి ఆ తర్వాత రావుగారికి ఇంటికి వెళ్ళి పరామర్శించారు.

....వెనుకటి గుణమేల మానును....

యుద్ధవిరమణ తరువాత కూడా దొంగచాటు దాడులకు, లూటీలకు పాకిస్తాన్ ప్రయత్నాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

నేటి తెల్లవారుజామున 3-30 నుండి ఇండో పాక్ యుద్ధ విరమణ అమలులోకి వచ్చినప్పటికీ పాకిస్తాన్ మాత్రం మన సేనలున్న స్థావరాల వెనుక ప్రదేశాలకు రహస్యంగా చొచ్చుకుపోయి మనసేనల్ని చుట్టుముట్టడానికి తన సేనల్ని పంపిస్తూనే ఉన్నట్లు వార్తలు అందుతున్నాయి. అంతేకాదు, తన్నిచోట్ల రౌడీమూకల్ని రెచ్చగొట్టి మనస్థావరాల వెనుకకుచొచ్చుకు వెళ్ళి ఆస్తులు లూటీచేయాల్సిందిగా కూడా పాకిస్తాను పంపిస్తున్న వర్తమానం వచ్చింది.

యుద్ధవిరమణకు ఒప్పుకొని, దానికై ఉత్తర్వులిచ్చి కూడా పాకిస్తాన్ ఇలా చేస్తున్నందుకు మన సేనలు కూడా జాగ్రత్తగానే ఉంటూ ఈ దొంగచాటు మూకల్ని ఎదుర్కొని తిరుగుముఖం పట్టించడానికి తగు చర్యలు తీసుకొంటున్నాయి.

గతరాత్రి నుండి పాకిస్తాన్ సేనలు మనసేనలు ఆక్రమించుకొన్న స్థావరాల మీద భారీదాడులుజరిపి యుద్ధవిరమణ జరుగవలసిఉన్న ఈ శాంత గడువులో నయినా పోగొట్టుకున్న స్థావరాలు కొన్నిటినయినా గెల్చుకుందామని ఎన్నో ప్రయత్నాలు చేశాయి. కాని ఈప్రయత్నాలన్నింటిని అప్రమత్తంగా వ్యవహరించి మన సేనలు నిష్ఫలము కాంచేయి.

నియాల్ కోటరంగంలో నియాల్ కోట-చాప్రార్ రోడ్డును మళ్ళీ స్వాధీనపరుచుకోవాలని పాక్ సేనలు శతవిధాలా ప్రయత్నించాయి గాని మనసేనలు సమాత్రం అనకాశం ఇవ్వక శత్రుసేనల్ని తరిమికొట్టాయి. అలాగే నియాల్ కోట- పసూరు రైలు లైనును మనవారి నుండి లాగుకోవాలని చేసిన పాక్ సేనల దాడులుకూడా తిప్పికొట్టబడ్డాయి.

లాహోర్ రంగములో మనసేనల ఆక్రమణలో ఉన్న బర్కిప్రాంతాన్ని ఎలాగయినా గుంజుకోవాలని పాకిస్తాన్ సేనలు యెత్తో మందుగుండు సామగ్రిని గతరాత్రి వ్యర్థం చేసుకొంది. ఈ రంగములో పాకిస్తానీ శాల్పులు యుద్ధ విరమణ సమయం దాటి మూడు నిమిషాలు పైగా సాగుతూనే ఉన్నాయి.

చామ్, కశ్మీర్ యుద్ధ రంగాలలో మన పదాతి దళాలకు సిద్ధతగా భారతవిమానాలు విన్యాసాలు జరిపాయి గాని పాకిస్తానీ విమాన స్థావరాలమీద యెక్కడా దాడులు చేయలేదు.

శ్రీ చాగ్లా ఏపులీకరణ

నేడు న్యూఢిల్లీ చేరిన భారత విద్యామంత్రి శ్రీ చాగ్లా కేవలము ఇప్పుడు జరుగుతున్నది. యుద్ధవిరమణ మాత్రమేనని పుకారుపుట్టించాడు నిన్న తన ప్రసంగములో అయూబుఖాన్ జారీచేసిన హెచ్చరికపై వ్యాఖ్యానిస్తూ కశ్మీరు మనకు దక్కక పోతే శాంతి ఉండదు అనే ధోరణినే పాకిస్తాన్ ఇకముందుకూడా అనుసరించేట్లయితే మున్ముందు ఇంకా తీవ్రమైన సుదీర్ఘ సంఘర్షణ సంభవించ వచ్చునని శ్రీ చాగ్లా అభిప్రాయము వెల్లడించారు ఆగస్టు 5 నుండి జరిగిన పరిస్థితులు మళ్ళీ జరుగకుండా మున్ముందు భారత దేశము రక్షిత చర్యలకు పూనుకోక తప్పదని శ్రీ చాగ్లా పేర్కొన్నారు.

భద్రతా సమితి తీర్మానము పాకిస్తానుకు లాభకరమని వ్యాఖ్యానిస్తూ శ్రీ చాగ్లా అన్యరాజ్య సమితి ముసెన్నుడూ కనబరచనంత అవగాహన కనబరిచి భారత వైఖరిని భారత విధానంలోని సామంజస్యాన్ని పాటించిందని వివరించారు. జోర్డాన్ వైఖరిమాత్రం అలా ఉంటుందనుకోలేదన్నారు.

పాకిస్తాన్ బెదిరిస్తే—

కాశ్మీర్ సమస్య పరిష్కారంకాకపోతే సమితి నుండి పాకిస్తాన్ వైదొలుగుతుందని భుట్టో కాంచిన బెదిరింపు గురించి వివరిస్తూ శ్రీ చాగ్లా చైనా, పాకిస్తాన్, ఇండోనీషియాలు ఒకచోట ఉండవలసినవిగా ఉండిపోతాయనీ ఇలా వాళ్లతో బెదిరిస్తూ ఒత్తిడితెస్తూ పోతే సమితివల్ల ప్రయోజనము ఉండబోదనీ అన్నారు.

చైనాకు బ్రిటిష్ విమానాల అమ్మకం నిలిపివేత

లండన్, సెప్టెంబర్ 28

చైనాకు బ్రిటిష్ విమానాల విక్రయాన్ని బ్రిటిష్ప్రభుత్వము నిషేధించినట్లు సన్ వార్తాపత్రిక నేడు ప్రకటించింది.

పాకిస్తాన్‌తో భారతదేశం యుద్ధం చేస్తున్న పరిస్థితులలో చైనా వెనుక నుండి వచ్చి భారతదేశానికి అల్టిమేటం లిచ్చి బెదిరింపు యుద్ధాన్ని ప్రారంభించినందున ఈ నిషేధము తలపెట్టబడింది. లేకుంటే 100 మిలియన్ స్టెర్లింగ్‌ల విలువకు మించిన మేరకు సివిలియన్ విమానాలు చైనాకుఅమ్మాలని బ్రిటన్ తలపెట్టిఉంది.

బ్రిటిష్ విదేశాంగశాఖ అధికారి సన్ వార్తా పత్రిక వార్తపై ఏ మీ వ్యాఖ్యానించ నిరాకరించాడు.

చైనాకు అమ్మే ఏ సివిల్ విమానమైనా సేనల రవాణాకు వినియోగిస్తుందట.

నాగా దుండగులచే 6గురు నాగాల దొంగిలింపు

ఇంఫాల్, సెప్టెం 28

మణిపూర్‌లోని ఉఖ్రూల్ సబ్ డివిజన్‌లోవున్న ఛోథెర్ గ్రామములో సెప్టెంబర్ 19న సాయుధనాగా దుండగులు ఒక పాఠశాల ఉపాధ్యాయునితో పాటు 6గురు నాగాలను లేవనెత్తుకు పోయారని ఇక్కడ నేడు పోలీసు అధికారులు ప్రకటించారు.

రహస్య ప్రదేశాల్లో వున్న నాగా దుండగుల ఫెడరల్ ప్రభుత్వమనేదానికి పై ఆరుగురు నాగాలు పమ్ము చెల్లించడానికి నిరాకరించారట.

ఈవిషయంలో పోలీసు దర్యాప్తు సాగిస్తున్నారు.

చైనా కవ్వింపుచర్యల కొనసాగింపు

సరిహద్దుల నతిక్రమిస్తూనే ఇండియాకు "హెచ్చరికలు"

హాంకాంగ్, సెప్టెం 28

చైనా, సిక్కిం సరిహద్దు సమీపంలోని "తమ భూభాగాన్ని" "భారతసేనలు వదలి వెళ్ళి"నంతమాత్రాన సమస్యా పరిష్కారం జరుగలేదని చైనా భారతదేశానికి మరో హెచ్చరిక చేసింది.

చైనా కమ్యూనిస్టుపత్రిక పీపుల్స్ డైలీలో వ్యాసంప్రచురిస్తూ "అజ్ఞర్వర్"ఈ హెచ్చరికను చేసినట్లు నవ చైనా వార్తాసంస్థ ప్రకటించింది.

"మీరు దొంగిలించిన పశువులనూ, బలవంతంగా ఎత్తుకపోయిన టిబెటు పౌరులను మాకుఅప్పగించాలి. తూర్పు మధ్య, పశ్చిమ ప్రాంతాలలో మీరు చైనాయొక్క విశాల భూభాగాన్ని ఆక్రమించారు. ఇది ఇంకా పరిష్కరింప బడవలసిన సమస్యే! ఈసమస్యలన్నీ పరిష్కారం కావలసిందే"నని ఈ వ్యాఖ్యాత హెచ్చరించాడు.

భారత భూభాగంలో చైనా చవుకిలు

లోలా ప్రాంతంలో, అంతర్జాతీయ సరిహద్దుమీద, మన కావలా స్థావరానికి తూర్పుగా చైనా కావలా స్థావరాన్ని నెలకొల్పింది. కాని వారు భారతభూభాగములో ప్రవేశించలేదు

నాథులా ప్రాంతములో అటు చివరా, ఇటు చివరా చైనా స్థావరాలను ఏర్పరచింది. దక్షిణ దిక్కున ఏర్పరచిన స్థావరాలు, మన భూభాగములో 800గజాల లోపల ఉన్నాయి. ఉత్తర దిశన ఉన్న మన స్థావరము అలాగే ఉన్నది.

డాంగ్చులా ప్రాంతములో, ఇంతకు పూర్వము, భారత భూభాగంలో 800 గజాల లోపల చైనా ఏర్పరచిన స్థావరము అలాగే ఉన్నది. దాన్ని ఖాళీ చేసే ప్రయత్నము చైనా చేయలేదు. సిక్కిం సరిహద్దులలో ఇంతకు పూర్వము ఉన్నచోటనే చైనా సైన్యాలున్నాయి.

మధ్యరంగములోని లీపూలేఖ్ ప్రాంతములో సెప్టెంబరు 21వ తేదీన మన భూభాగాన్ని చొచ్చిన చైనీయులు తరువాత వెళ్ళిపోయారు.

నాథులా కనుమవద్ద, సిక్కిం, టిబెట్ అంతర్జాతీయ సరిహద్దు సమీపములో ఉన్న చైనాసైన్యాలు నిన్న మధ్యాహ్నమువరకూ ఉన్నాయి ఈ ప్రాంతాన్ని భారతీయ, విదేశపత్రికా విలేఖరులు సందర్శించారు. టెలివిజన్ కెమెరామెన్ శ్రీ జవహర్లాల్ నెహ్రూ వేసిన రాతి ఫలకాన్ని ఫొటో తీస్తుండగా, దానికి దాపులో తిరుగుతున్న చైనా సైనికులు రాళ్ల చాటున, బండల వెనుక దాగారు.

సెప్టెంబరు 21వ తేదీరాత్రి భారత గస్తీదళాల చర్యలను కనిపెట్టుటకు వీలుగా, వెలుగుచేట పాములను ఆకాశములోనికి చైనా సైనికులు వేల్చారు

సెప్టెంబరు 21వ తేదీన లీపూలేఖ కనుమ దిగువ భారత భూభాగములో చైనా సైనికులు ప్రవేశానికి నిరసన తెలుపుతూ, భారత ప్రభుత్వము ఢిల్లీలోని చైనా దౌత్య కార్యాలయానికి పత్రాన్ని పంపింది.

గమనిక

మహాలయ అమావాస్యసందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున రేపటిపత్రిక వెలువడదని పాఠకులు గమనింప ప్రార్థన.

మేనేజర్.

లోకసభలో సభ్యుల విమర్శ

అమృత్‌సర్ పై పాక్ విమానాల దాడి అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధం

న్యూఢిల్లీ, సెప్టెం 28

కాల్పుల విరమణ అమల్లోకి వచ్చేలోగా భారతీయ స్థావరాలపై దాడి చేసి సాధ్యమైనంతమేరనష్టం కలిగించుమని తమ దళాలకు పాక్ ప్రభుత్వం ఆజ్ఞలు జారీ చేసిన మాట వాస్తవమేనని నేడు రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్వవన్ ప్రకటించారు.

పాక్ దళాలు ఆ ఆజ్ఞల ప్రకారంగా దాడి చేస్తే మన దళాలు కూడా తీవ్రంగా ఎదురుదెబ్బ తీయవలసిందని భారత ప్రభుత్వం కూడా మన సైనికాధికారులను ఆదేశించిందని శ్రీ చ్వవన్ వెల్లడించారు.

నేడు లోకసభలో శ్రీ యస్. యమ్ బెనర్జీ (ఇండి) కాల్ అటెన్షన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు కాల్పుల విరమణ ప్రకటన జరగడానే పాక్ విమానాలు అమృత్‌సర్ పౌర నివాస స్థానాలపై అమానుషంగా బాంబుల వేసాయని, ఈ చర్యలు అంతర్జాతీయ న్యాయ సూత్రాలకే విరుద్ధంగా వున్న కిరాతక కృత్యాలవంటివని ఆయన అభివర్ణించారు.

ఈ తీర్మానానికి రక్షణ మంత్రి సమాధానమిస్తూ పాక్ కిరాతక చర్యను భారత ప్రభుత్వం ఐక్యరాజ్య సమితికి తెలిపిందని చెప్పారు. ఈ పాక్ దురాగతాన్ని మన ప్రభుత్వం అన్ని దేశాలకు తెలిపింది. పాక్ విమానాలు విచక్షణ రహితంగా భారత్‌లోని పౌర స్థానలపై బాంబులు వేసి కలిగించిన తీవ్ర నష్టాల గురించి ప్రభుత్వం భారీ పరిహారాన్ని చేసి ప్రపంచము దు బహిర్గతం చేయదలచుకుందనీ శ్రీ చ్వవన్ ఆగ్రహంతో వున్న లోకసభలో వివరించారు.

పాక్ విమానాలు 12 వేల పౌండ్ల బాంబులను అమృత్‌సర్ పరిసరాలపై వేశాయి. కూలిపోయిన ఇళ్ళ శిథిలాల మధ్య నుండి ఇంతవరకు పిల్లలు స్త్రీలతో పాటు మొత్తం 60 శవాలను వెతికి తీశారు. తీవ్రంగా గాయపడిన 65 మందిని ఆసుపత్రిలో చేర్చారు.

పాక్ బాంబులు వేసిన ప్రాంతాలలో మన సైనిక స్థావరాలు ఏవీలేవు థెహార్తా గురు బ్యారా పరిసరాలలో ఈ బాంబులు పడినాయి.

కాల్పుల విరమణ ప్రకటించబడగానే పాకిస్తాన్ మళ్ళీ పాక్ దుండగులను భారత భూభాగంలోకి పంపిస్తున్న మాట నిజమేనా అని శ్రీ బెనర్జీ అడిగారు,

పాక్ దుండగులు మళ్ళీ చొచ్చుకొని వచ్చే ప్రమాదం తప్పక వుందని. వీరిని అరికట్టడానికి తీవ్ర చర్యలు తీసుకోవలసిందని మన దళాలకు ప్రభుత్వం ఆజ్ఞలు జారీ చేసిందని శ్రీ చ్వవన్ చెప్పారు.

చౌ ఎన్ లై భారత దూషణ

భారతాధికారి హెచ్చరిక

పెకింగ్, సెప్టెంబరు 28

చైనా ప్రధాని చౌ ఎన్ లై నిన్న రాత్రి ఇచ్చట జరిగిన ఒక సన్మాన విందులో భారత దేశము పాకిస్తాన్ పై దురాక్రమణ జరిపిందని దూషిస్తూ ప్రసంగించడమువల్ల భారత ఛార్జిడి అఫేర్సు శ్రీ కె యస్. మెహతా మరి ఇద్దరు సీనియర్ ఉద్యోగులు వాకౌట్ జరిపారు.

మాలీ జాతీయ దినోత్సవ సందర్భమున ఏర్పాటు చేయబడ్డ విందు సందర్భముగా చౌ ఎన్ లై ఈ దూషణకు ఉపక్రమించాడు.

యుద్ధ విరమణ స్ఫూర్తికి మొట్టి మొదటి ఉల్లంఘన

అమృత్‌సర్ మీద విమాన దాడిలో 45 మంది మృతి, 80 మందికి గాయాలు

సమితికి భారతాక్షేపణ పత్రం

అమృతసర్, సెప్టెం 28

నిన్న మధ్యాహ్నం పాకిస్తాన్ యుద్ధ విరమణకు అంగీకరించిన తర్వాతనే అమృత్‌సర్ పయి ఐదు పాకిస్తాన్ సబ్‌సోనిక్ విమానాలు వచ్చి నాల్గు వెయ్యి పౌండ్ల బాంబుల్ని జనసమ్మర్దం ఉన్న ప్రాంతాల మీద వేయడం వల్ల కనీసం 45 మంది చనిపోవడము మరో 80 మంది గాయపడటం జరిగింది.

పాక్ విమానాలు ప్రతాప్ బజారు, అల్లా బజారు పారిశ్రామికవాడ చెరట్టాలపై బాంబుల వేశాయి. దాదాపు రెండు డజనుల ఇండ్లు దుకాణాలు ధ్వంసమైనవి. దృశ్యం చాలాభయానకంగా తయారైంది. ఖాల్సా కాలేజి వద్ద మూడు బాంబులు పడ్డాయి. ఒక స్త్రీకి శిశువుకు తీవ్రమైన గాయాలు తగిలాయి. ఆరు పశువులు కూడా చనిపోయాయి.

ఈ బాంబులకు ఛిన్నాభిన్నమైన దర్వాజలు, కిటికీలు 6 మైళ్ళ దూరం వరకు కూడా ఎగిరిపడినట్లు చూసిన వారు తెలుపుతున్నారు.

గ్రాండ్ రోడ్ పై దాడి

నిన్న సాయంత్రమే 4-30 లకు పాక్ విమానం ఒకటి గ్రాండ్ రోడ్ ప్రాంతం మీద దాడిచేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది.

నిన్న ఉదయం హోషియార్పూర్ సమీపానగల హుస్సేన్‌పురా గ్రామంలో బాంబులు పడ్డాయి. కొన్నిఇండ్లు బాగా ధ్వంసమైనాయి. హిస్సార్ జిల్లా భతేవాన్ తహసీల్‌లోని పొదివాలి గ్రామంపై కూడా బాంబులువేయగా అవి పొలాల్లో పడ్డాయి.

యుద్ధవిరమణస్ఫూర్తికి తొలి ఉల్లంఘన

అమృతసర్ మీద పాక్ విమానాలు నిన్న సాయంత్రంపూట వచ్చి ఘోరమైన విమానదాడి జరుపడము చాలా తీవ్ర విషయమేకాక అంతకుముందు ఉదయం పూట పాకిస్తాన్ ఒప్పుకున్న యుద్ధ విరమణకు ప్రతిపదికగాగల స్ఫూర్తికి తొలి ఉల్లంఘన అని ఆక్షేపణ తెలుపుతూ భారత ప్రభుత్వము ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదు చేసింది.

సమితిలోని భారత శాశ్వత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి ఈ ఆక్షేపణపత్రాన్ని అందజేశారు. యుద్ధ విరమణకు పాకిస్తాన్ అంగీకారం తెలిపిన మూడు గంటలలోపలే అస్ఫూర్తి ఉల్లంఘనా జరిగిందని ఈ పత్రంలో పేర్కొనబడింది.

సరిగా బాంబింగు నిన్న సాయంత్రము 4-10 లకు జరిగింది.

పాకిస్తాన్ బుద్ధిపూర్వకంగానే ఎట్టి కవ్వింపు లేకుండా ఇంత ఘోరప్రాణనష్టానికి దారితీసే దాడికి పూనుకొని యుద్ధవిరమణ స్ఫూర్తిని ధ్వంసంచేసిందని భారత ప్రభుత్వం తన లేఖలో సమితి ఉన్నత కార్యదర్శి ఉథాంటు దృష్టికి తెచ్చింది.

ఒప్పుకున్న యుద్ధవిరమణకు పాకిస్తాను చిత్తశుద్ధితో కట్టుబడిఉంటుందని భారత ప్రభుత్వం ఆశిస్తున్నదనీ మళ్ళీ ఇలాంటి దాడివల్ల ఏదైనా జరిగితే ఏర్పడే పరిణామాలన్నింటికీ కేవలము పాకిస్తానే బాధ్యత వహించాల్సి ఉంటుందనీ భారత ప్రభుత్వం తన లేఖలో స్పష్టంగా తెలిపింది.

భుట్టో నిన్న ఉదయం భద్రతా సంఘంలో మాట్లాడుతూ భారత ప్రజల పట్ల తమ కెట్టి శత్రుభావమూ లేదని చేసిన ప్రకటన ఈ దాడిలో 45 మంది అమాయిక పౌరులు చనిపోవడము ద్వారా హాస్యాస్పదమౌతున్నదని తన లేఖలో భారత ప్రభుత్వము తెలియజేసింది.

పంజాబ్ ముఖ్యమంత్రి వ్యాఖ్య

అమృతసర్ మీద జరిగిన ఈబాంబు దాడి అతిక్రూరకరమైనదనీ పాశవికమైనదనీ పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్ వ్యాఖ్యానించారు. యుద్ధ విరమణ అమలు కాబోతున్న సమయములో ఇంతటి అమానుషదాడికి పాకిస్తాను పూనుకోడాన్ని ప్రపంచమంతా నిరసించాలని ఆయన అన్నారు.

కాల్పుల విరమణ జరిగేవరకు పాక్ దళాల విఫల పోరాటం

ఎదురుదెబ్బతిని మరికొన్నిస్థావరాలను వదులుకొన్నవైనం

న్యూఢిల్లీ, సెప్టెం 28

ఈరోజు వేకువజామున 3-30గంటలకు యుద్ధరంగంలో భారత్-పాక్ దళాలమధ్య కాల్పులవిరమణ జరిగిన తర్వాతశత్రులుమూగపోయినాయి

ఈకాల్పులవిరమణను పర్యవేక్షించడానికి ఐక్యరాజ్యసమితి పరిశీలకులు ఎప్పుడువస్తారో ఇంతవరకు సమాచారమేదిలేదు.

కాల్పులవిరమణ జరుగుతుందనగా చివరినిమిషంవరకు పాక్ దళాలు కనికో పోరాడడానికి ప్రయత్నించాయి. తాము నీళ్ళువదులుకొన్న ప్రదేశాలను మళ్ళీ స్వాధీనం చేసుకోవాలనే విఫలయత్నంలో పాక్‌దళాలు భారతీయదళాలపై విరుచుకపడినా మనసైనికులు ఎంతో చాకచక్యంతో పాక్ సైనికులను మరీ వెనక్కి తరిమికొట్టి మరికొన్ని కొత్తప్రదేశాలను చేజిక్కించుకున్నారు.

ప్రకటన

ప్రేక్షకులు ఆటలవేళలమార్పును గమనించండి

ఇప్పుడు మామూలు ఆటల వేళలే

దీపక్ - హైదరాబాద్ నటరాజ్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-0, 5-30, 9-0

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్:

మనుషులు- మమతలు

(A)

కావలయును

మంచి అనుభవము కలిగిన వర్కు షాప్ మెకానిక్స్ మరియు బ్లాక్ స్మిత్‌లు కావలయును. జీతము అనుభవమువట్టి ఇవ్వబడును, ఈ క్రింది అడ్రసుకు దరఖాస్తు పంపవలెను.

M/S ఇండియా లీఫ్‌స్ప్రింగ్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెని ప్రైవేట్ లిమిటెడ్

B-88, ఇండస్ట్రియల్ ఎస్టేట్, పనాస్‌నగర్, హైదరాబాదు-18.

సమితి రాజకీయ సంఘానికి హంగెరీ ప్రతినిధి అధ్యక్షత

న్యూయార్క్, సెప్టెం 28

ఐక్యరాజ్య సమితి ప్రధాన ఉప సంఘమయిన రాజకీయ ఉపసంఘానికి అధ్యక్షుడుగా తూర్పు ఐరోపా వ్యక్తి ఎన్నుకోబడినాడు. 1946నుండి తూర్పు ఐరోపాకు ఈపదవి లభించడం జరుగనే లేదు.

సమితిలోని హంగెరీ ప్రధాన ప్రతినిధి వాల్టర్ శాస్త్రి ఏకగ్రీవముగా ఈ పదవికి ఎన్నుకోబడినాడు.

ఈ రాజకీయ ఉపసంఘం నిరాయుధీకరణ, అణ్వస్త్ర ప్రయోగ ఒప్పందాలు, రోడేసీ శాంతియుత వినియోగము, కొరియాలో శాంతి సమస్యమున్నగు వ్యవహారాలు పరిశీలిస్తుంది.

సాహస యోధులకు వీర బహూకృతులు

న్యూఢిల్లీ, సెప్టెం 28

7 గురు విమాన చోదకులతో సహా 8 మంది వైమానిక ఉద్యోగులు, ఒక నౌకాశ్రయోద్యోగికి వారు ప్రదర్శించిన ధైర్య సాహసములకు అభినందిస్తూ బహూకరణలు జరిగాయి.

స్క్వాడ్రన్ లీడర్ పి. గౌతమ్‌కు మహావీరచక్ర బహూకరించబడింది.

6 గురు విమాన చోదకులకు వీరచక్ర బహూకరింపబడింది.

వారు: వింగ్ కమాండర్ భారత్ సింగ్, స్క్వాడ్రన్ లీడర్ ఎ. కె. యస్. పాధిక్, స్క్వాడ్రన్ లీడర్ డి. కెల్లార్, విమానలెఫ్టినెంట్ ఎ.కె. ముఖర్జీ, విమానలెఫ్టినెంటు వి. కపిలా, వైమానికోద్యోగి పి. పింగ్లే

నౌకాశ్రయ ఉద్యోగి పాచ్. యస్. మంగత్‌కు వీరచక్ర బహూకరించారు.

తుపగాత్రులైన జవాన్‌లకై శ్రీ కె.బి. కృపలానీ 10 వేలు విరాళం

లక్నో, సెప్టెం 28

తుపగాత్రులైన జవాన్‌లకు, వారి కుటుంబాలకు సహాయం కల్పించే నిమిత్తము ఆచార్య కె.బి. కృపలానీ (ఎం పి) 10 వేల రూపాయల విరాళం యిచ్చారు.

కొలంబో మీదుగా తూర్పు పశ్చిమ పాకిస్తాన్‌ల మధ్య విమాన సర్వీసు

కరాచీ, సెప్టెం 28

పాకిస్తాన్ అంతర్జాతీయ విమానాల సంస్థ తూర్పు-పశ్చిమపాకిస్తాన్‌లమధ్య సర్వీసును ఇప్పుడు కొలంబో మీదుగా పొడిగిస్తున్నట్లు గతరాత్రి ప్రకటించింది తూర్పు-పశ్చిమపాకిస్తాన్‌లమధ్య దూరం వెయ్యిమైళ్లు.

ఇండో-పాక్ యుద్ధ పరిస్థితుల మధ్య ఈ సర్వీసు సెప్టెంబరు 6 నుండి తద్దుపరచబడింది.

చాంద్ర విశ్వావసు సం॥
భాద్రపద కృష్ణ చతుర్థశి
ఉ 11-45 పూర్వ ఫల్గుని ప 1-28
రాత్రి 8-1 మొ: 9-28 వరకు
(మహాలయ అమావాస్య)
[శాలివాహన శకము: 2-7-1887]
24-9-1965 శుక్రవారము

చాంద్ర విశ్వావసు సం॥
భాద్రపద కృష్ణ అమావాస్య
ఉ 8-48 ఉత్తర ఫల్గుని ఉ 11-19
రాత్రి 7-6 మొ: 8-35 వరకు
నవరాత్రారంభం
[శాలివాహనశకము: 3-7-1887]
25-9-1965 శనివారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

24 సెప్టెంబరు 1965 శుక్రవారం

యుద్ధ విరమణ

—o—

భద్రతా సమితి చేసిన తీర్మానానికి అనుగుణముగా భారత — పాకిస్తాన్ దేశాలు రెండు యుద్ధవిరమణకు అంగీకరించినవి. భద్రతా సమితి తీర్మానము ప్రకారము యుద్ధ విరమణకు అంగీకరించడములో పాకిస్తాన్ ప్రభుత్వము కొంత ఆలస్యము జరిపినది. ప్రత్యేకముగా జరిగిన భద్రతా సమితి సమావేశములో పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో యుద్ధ విరమణకు తమ దేశపు అంగీకారమును వెల్లడించిన తరువాత మన ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి పార్లమెంటులో ఒక ప్రకటన చేయుచు భారతదేశము యుద్ధ విరమణకు అంగీకరించినదని, కాల్పులను విరమించవలసినదిగా మన సేనాపతులకు ఉత్తర్వులు వెళ్ళినవని ప్రకటించినారు. భారతదేశ యుద్ధ విరమణకు అంగీకరించడములో ఆశ్చర్యము లేదు; ముందుగా యెట్టి షరతులను విధించకపోయినచో భారతదేశము యుద్ధ విరమణకు అంగీకరించగలదని ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి చాల రోజుల క్రిందటనే ప్రకటించినారు. అందుపలన యుద్ధ విరమణ, శాంతిస్థాపన మనము మొదటి నుండి కోరుచున్నవే.

అయితే పాకిస్తాన్‌కు మాత్రము యీ యుద్ధవిరమణ సంతృప్తికరముగా లేదు; యీ విషయాన్ని పాకిస్తాన్ విదేశాంగమంత్రి భుట్టో స్వయంగా మొన్న భద్రతా సమితిలో ప్రకటించినాడు. ఒక వైపు నుండి జమ్మూ కాశ్మీరు భూభాగములోనికి సాయుధులైన వేల మంది దుండగులను పంపి నిధ్వంసక కార్యకలాపాలు జరుపడము, మరొక వైపునుండి చాంబ్ సెక్టరులో జరిపినట్లు భారీయెత్తున దాడిచేయడము, యింకొక వైపునుండి కమ్యూనిసు చైనా మన సరిహద్దులలో తన సేనలను మోహరించి మనను బెదిరించడము యిది పాకిస్తాన్ పాలకులు పెకింగ్ నియంతలతో కలిసి పన్నిన పెద్ద కుట్ర. ఈ కుట్ర సఫలమయి, భారతదేశము సైనికముగా దెబ్బతిని అవమానపుపాలు కాగలదని, యీ పరిస్థితిలో భద్రతా సమితిలోను, బయట పాశ్చాత్య రాజ్యాలు తమకు అనుకూలముగా ప్రవర్తించి భారత దేశము మీద వొత్తిడితెచ్చి కాశ్మీరును తనకు కానుకగా సమర్పించగలవని పాకిస్తాన్ పాలకులు ఊహించినారు. కాని భారత ప్రజల ప్రచండ సమైక్యతాశక్తి కారణముగా పాకిస్తాన్ పాలకుల ఊహలు, పథకాలు పటాపంచలయి పోయినవి; గడచిన యేడు వారాల పోరాటములో పాకిస్తాన్ చావుతప్పి కన్నులు లొట్టలుపోయి బయటపడినది, బెదిరింపులతో ఆర్భాటముచేసిన కమ్యూనిస్టు చైనా తాత్కాలికముగా తోకముడుచుకున్నది.

గడచిన ఆరేడు వారాల కదనములో భారత సైనిక యోధులు అప్రతిమానమైన, అత్యంత శ్లాఘనీయమైన శౌర్య ప్రతాపాలను, ధైర్య సాహసాలను, దేశభక్తిని ప్రదర్శించి ప్రపంచానికి విస్మయము కలిగించినారు. శాంతిని అభిలషించినంత మాత్రాన భారత దేశము బలహీనమైనదికాదని, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకొరకు ప్రజాస్వామిక సాంప్రదాయాలకుకొరకు భారత ప్రజలు యెంతటి పోరాటమైనను జరిపి త్యాగాలు చేయగలరని ప్రపంచానికి మరొకమారు స్పష్టమైనది. ప్రధాన మంత్రి మొన్న పార్లమెంటులో ప్రకటించినట్లు మన సైనిక యోధులు, సమైక్యతను ప్రదర్శించిన మన ప్రజలు అభినందనీయులు. యుద్ధ విరమణను కోరుచూ మొన్న భద్రతా సమితి చేసిన తీర్మానము పాకిస్తాన్ గొంతెమ్మ కోరికలను అంగీకరించనప్పటికి భారత దేశానికి గూడా అది సరియైన న్యాయాన్ని కలిగించలేదు. పాకిస్తాన్‌ను దురాక్రమణ దారుగా ఖండించి, కాశ్మీరు నుండి పాకిస్తాన్ తన సాయుధ దుండగులను విరమించుకొనునట్లు భద్రతా సమితి చర్యలు తీసుకొనగలదని మనము ఆశించినాము. కాని అది జరుగలేదు. కాశ్మీరు నుండి పాకిస్తాన్ దుండగులు బయటికి వెళ్ళడము, పాకిస్తాన్ దురాక్రమణ చర్యలు శాశ్వతముగా నిలిచిపోవునట్లు హాజీపీర్ కనుమ వంటి స్థలాలు మన అధీనములో ఉండడము చాల అవసరము. దురాక్రమణకు యిక దిగనని పాకిస్తాన్ నుండి మనకు హామీలు లభించలేదు. ఆదిలోనే హంసపాదు అన్నట్లు అప్పుడే కొత్త యుద్ధ విరమణకు గూడా పాకిస్తాన్ భంగము కలిగించినది. పాకిస్తాన్‌ను, పాకిస్తాన్‌తో కలిసి కుట్రలు పన్నుచున్న కమ్యూనిస్టు చైనాను విశ్వసించడము ప్రమాదకరము. అందువలన మనము మన స్వాతంత్ర్యము, సరిహద్దులు, ప్రజాస్వామ్యాల రక్షణకు నిరంతరము జాగరూకత వహించక తప్పదు.

లంచగొండి అధికారి నిర్బంధం

హైదరాబాద్, సెప్టెంబరు 28

కడపజిల్లా స్పెషల్ గ్రేడు బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసర్ ఒక ఉపాధ్యాయునిపై మోపబడిన నేరములను సానుభూతితో చూచు నిమిత్తము 100 రూపాయలు లంచము అడిగి ఆ ద్రవ్యమును అతను గత బృహస్పతి వారము తన ఇంటివద్ద తీసికొను సమయమున అవినీతినిరోధక ఉద్యోగులచే పట్టుబడ్డారు.

పర్తకుసీకి జరిమానా

హైదరాబాద్, సెప్టెంబరు 28

తెనాలిలోని శ్రీకటవర్తి అప్పారావు కొలతలు తూకాలు చట్టాన్ని అతిక్రమించి తప్పుడు కొలతలు వాడినందుకుగాను, తెనాలి కొలతలు, తూకాలు యిన్స్పెక్టరు కేసు నమోదు చేయగా తెనాలి మున్సిఫ్ మేజిస్ట్రేటు కేసు విచారించి ఆ వర్తకునికి రూ.100 జరిమానా విధించారు.

శుభ్రమైన చల్లటిగాలి సప్లయ్‌చేసే జాకెటు

లండన్, సెప్టెం 28

వేడి, దుమ్ము, ధూళి ఎక్కువగా ఉండేప్రదేశాలలో పనిచేసే వారికి శుభ్రమైన, చల్లటిగాలిని సప్లయ్‌చేసే జాకెట్‌ను బ్రిటనులో ఒకసంస్థ తయారు చేసినది. ఈరకం దుస్తులను ధరించే కార్మికులశరీరం చల్లగా హాయిగా ఉంటుంది. విద్యుచ్ఛక్తితో పనిచేసే, గాలిని చల్లపరిచే యంత్రానికి గాలిగొట్టముతో తూజాకెట్‌ను కలుపుతారు. జాకెట్‌లోనికి పోయే గాలిలోని దుమ్ము, ధూళిరేణువులను అందులోని "జల్లెడలు" నిలిపివేస్తవి. చల్లటి, శుభ్రమైన గాలియే జాకెట్‌ను ధరించేవ్యక్తి వంటికి సోకుతుంది, వాటర్‌ప్రూఫ్ నైలాన్‌తో దీనిని తయారుచేసినారు. జాకెటులోని కంతలన్నింటికి చల్లటి గాలి సమంగా సప్లయ్ అవుతుంది. ధరించే వ్యక్తి శరీరము మీది దుస్తులచుట్టూ చల్లటిగాలి చేరి, చుట్టూ ఉండే వేడివల్ల బాధయేమీ తెలియదు.

పంజాబీసుబాడిమాండు పరిశీలన

ముగ్గురు సభ్యులతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

లోకసభలో నేడు హోం మంత్రి శ్రీ జి యల్ నందా ఒక ప్రకటన చేస్తూ పంజాబీసుబా డిమాండును పరిశీలించడానికి ముగ్గురు సభ్యులతో ఒక మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు.

ఈ ఉపసంఘములో శ్రీమతిఇందిరా గాంధి, శ్రీ వై. బి. చ్వవన్, శ్రీ మహావీర్ త్యాగి ఉన్నారు.

పాక్ హైకమిషన్ సిబ్బందిపయి నిఘా తొలగింపు

న్యూఢిల్లీ, సెప్టెం 28

యుద్ధ విరమణ అమలులోకి వచ్చింది కాబట్టి దౌత్యాధికారులతో భారత ప్రభుత్వంఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్ సిబ్బందిపై ఉంచిన నిఘాను తొలగించింది. పాకిస్తాన్ ప్రభుత్వం కూడా అలాగే భారత హైకమిషన్ సిబ్బందిపై తీసుకున్న నిర్బంధచర్యల్ని ఉపసంహరిస్తుందని ఆశింపబడుతున్నది.

పాకిస్తాన్‌కు గుణపాఠం:

భారత యుద్ధనీతికి రష్యా ప్రశంసలు

సమర్థత ఉండికూడా లాహోర్, సియాల్‌కోటల్ని ఆక్రమించుకోనందుకు అభినందనలు

మాస్కో, సెప్టెంబరు 28

భారత సైన్యాలు లాహోర్, సియాల్‌కోట పట్టణాలనుపట్టుకోగల్గి ఉండికూడ వాటిని ఆక్రమించుకోకుండ విడిచిపెట్టి అద్భుతమైన నిగ్రహంచూపినందుకు రష్యా వర్గాల వారు భారత వైఖరిని అభినందించారు. ఆ రెండు నగరాలనూ ఆక్రమించుకోదానికి పూనుకుంటే అక్కడి ప్రజలు యెంతో కష్టనష్టాలకు గురికావడము అరికేదని భారత సేనలు పాకిస్తానీ ఆయుధ సంపత్తి మాత్రమే ధ్వంసం చేసే యుద్ధ నీతిని ప్రదర్శించడము చాలా నిర్దుష్టమయినదనీ సోవియట్ వర్గాలు ప్రశంసించాయి.

శాంతిని నెలకొల్పడానికి రష్యా తదితర దేశాలు కావించిన కృషి విజయం పొందడమువల్ల చైనా కుట్ర, పథకం దఖాయింపు, మోసగింపు అన్నీ పరాభూతమయినాయనీ చైనా తన ప్రయోజనాలకయి ఇండో-పాక్ యుద్ధాన్ని విస్తరించలేక పోయిందనీ రష్యా పరిశీలకులంటున్నారు.

ఈ యుద్ధము వల్ల పాకిస్తాన్ ఒక గుణపాఠం నేర్చుకోవాలనీ మూడో దేశంమీద అది ఇటనే కావచ్చు చైనాయే కావచ్చు ఆ మెరికాయే కావచ్చు ఆధార పడడం ప్రమాదకరమని ఏమీ ప్రయోజనకారి కాదనీ పాకిస్తాన్ గ్రహించాలని కూడా ఈ పరిశీలకులన్నారు.

యుద్ధవిరమణపట్ల హర్షం వెల్లడిస్తూ రష్యావర్గాలు ఇస్లామిక శాస్త్రి-ఆయూబ్ సమావేశానికయి కొంత సన్నాహం జరుపవలసి ఉంటుందని భావిస్తున్నారు. ఈ విషయములో ఏమాత్రం జాప్యం కలిపించుకోవలదని రష్యా ప్రభుత్వం దౌత్య స్థాయిలో చైనా, ఇండోనీషియాలకు హెచ్చరిక చేసినట్లుకూడా తెలుస్తున్నది.

భారత రాయబారి శ్రీ టి ఎన్. కౌల్ నిన్న సోవియటు శాస్త్రాలిచ్ విదేశాంగమంత్రిని కలిసి రష్యా కృషి పట్ల అభినందన లందజేశారు

అవాంతర స్థితిలో సహకార సంఘాల పాత్ర

రాష్ట్రాల సహకారశాఖ మంత్రులకు శ్రీ ఎస్.కె. డేపి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

మన ప్రజాస్వామ్య పరిరక్షణను, ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయుటలో సమష్టిగా పని చేయవలసిందని కేంద్ర సమాజవికాస, సహకారశాఖా మంత్రి, శ్రీ ఎస్.కె. డే దేశంలోనిసహకారరంగ కార్యకర్తలనుద్బోధించారు. జాతీయ అత్యయిక పరిస్థితి సందర్భముగా తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు వీలుగా సహకార సంస్థలను పటిష్ట చేయవలసిందని రాష్ట్ర సహకార మంత్రులకు ఇచ్చిన సందేశములో శ్రీ డే కోరారు. ఈ సంస్థలు గ్రామీణ స్వచ్ఛంద సేవక దళం కృషికి తగు మద్దతు నివ్వడమేకాకుండా వ్యవసాయోత్పత్తిని పెంపొందించడములో కూడా గణనీయముగా కృషిచేయగల పని, అందువల్ల సహకార సంఘాలు యీకార్యక్రమ అవకాశాన్ని జారవిడువరాదనీ, దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయవలసిందనీ శ్రీ డే విజ్ఞప్తి చేశారు.

కొత్తరకం ఉన్ని దుస్తులు

లండన్, సెప్టెం 28

బ్రిటన్‌లో ఒక సంస్థ కొత్తరకం ఉన్నిదుస్తులను తయారుచేసింది. మంటల వలన వీటికి చెరుపు జరగదు. అచ్చం ఉన్నిదుస్తులివి. మిశ్రమ ఉన్నిదుస్తులు కావు. ఇస్త్రీచేసినా చాలాకాలం ధరించినా వీటికి ఎట్టిచెరుపూ జరగదు. ఉక్కు కర్మాగారాలలో పనిచేసే కార్మికులు ఈ దుస్తులను ధరించి కరుగుతున్న ఉక్కు లోహం దగ్గరకు పొరపాటున వెళ్ళినా వారికి ఎట్టి ప్రమాదమూ జరగదు. వీటికి "మల్టిబెర్టు" దుస్తులని పేరు.

ఇండో-పాక్ యుద్ధం నష్టాలు

టాంకులు: 100 - 464; సైనికులు: 1157 - 4089; పౌరులు 250 - 0

న్యూఢిల్లీ, సెప్టెం 28

ఇండో-పాక్ యుద్ధములో మొత్తం పాకిస్తాన్‌కు నష్టమైన టాంకుల సంఖ్య 464. వీటిలో అమెరికన్ పట్టాన్ టాంకులు 245, షెర్మన్ టాంకులు 46, ఇతర రకాలవి 173.

భారతదేశం కోల్పోయిన టాంకుల సంఖ్య 100.

పాకిస్తాన్‌కు ఈయుద్ధములో ధ్వంసమైన విమానాల సంఖ్య 70. వీటిలో ఎఫ్. 87 సబ్‌సెట్ విమానాలు 47, ఎఫ్ 104 రకం విమానాలు 5, బి. 57 రకం బాంబర్లు 8, సి-108 రకము విమానాలు రెండు, రవాణా విమానాలు 2, ఇతర రకాల విమానాలు 6. ఇవి కాక భూమి మీద ఉండగా మన విమానాల బాంబింగ్‌వల్ల ధ్వంసమైన విమానాలు మరికొన్ని ఉన్నాయికాని వాటి లెక్క తెలియరాలేదు

భారత విమానాలు 85 నష్టమయినాయి.

సైనిక నష్టాలు

ఈ యుద్ధములో పాకిస్తాన్ సైనికులుచనిపోయినవారుగాని, పట్టుబడిన వారుగాని మొత్తం 4089. వీరిలో చనిపోయిన అధికారులు 22 మంది, పట్టుబడిన అధికారులు 12 మందిఉన్నారనీ భారత సేనాధికారులు 75 మందితో పాటు భారత సైనికులు 1157 మంది చనిపోయారనీ వివరాలునిన్న నే ప్రటించబడ్డాయి.

పౌర నష్టాలు

పాకిస్తాన్ అమానుషంగా పౌరస్థావరాలమీదకు వచ్చి విమాన దాడుల్ని జరిపినందువల్ల జమ్మూ ప్రాంతములో 100 మంది వరకూ, పంజాబ్ ప్రాంతములో 100 మందివరకూ, రాజస్థాన్ ప్రాంతంలో 50 మంది వరకూ-అనగా మొత్తం 250 మంది వరకూ భారత పౌరులు చనిపోయారు.

భారత విమానాలు పాకిస్తాన్‌లోని పౌర స్థావరాలమీద దాడులు చేయనే లేదు.

కామన్వెల్తు సామ్యవాద కూటమని చెబుతూ, భారత ప్రభుత్వము దానితోడి సంబంధాలను తెంచుకోవాలని సూచించారు.

మన సైన్యాలుయథాస్థానాలలో ఉండాలని శ్రీ గోల్వాల్‌కర్

కాల్పుల విరమణ వొప్పందమువల్ల మన సైన్యాలు ప్రస్తుత స్థానాలను వదలి రాకూడదని రాష్ట్ర స్వయం సేవక్ సంఘ నాయకులు శ్రీ గోల్వాల్కర్ అన్నారు.

తమ అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ భారత ప్రధానికి, రక్షణ మంత్రికి తెలిగ్రాములు పంపినట్లు కూడా వీరు చెప్పారు.

బొంబాయి, పూనాల్లో బ్లాకౌటు నిబంధనల తొలగింపు

బొంబాయి, సెప్టెం 28

ప్రత్యేక బొంబాయి, పూనాలలో బ్లాకౌటు నిబంధనల్ని ఈరాత్రి నుండి తొలగించి వేస్తున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వప్రతినిధి తెలియజేశారు. నిన్న నే సినిమా థియేటర్ల ప్రదర్శనల వేళల మీద, శకటాల రాకపోకల మీదగల నిబంధనలు తొలగించబడ్డాయి.

మద్రాసు ప్రభుత్వము కూడా బ్లాకౌట్ నిబంధనల్ని నేటినుండి తొలగించింది. పౌర రక్షణ చర్యలు మాత్రము కొన సాగుతుంటాయి. అలాగే పొదుపు చర్యలు, రేషనింగ్ అమల్లో ఉంటాయి, రక్షణ పథకాల్లో కూడా ఎట్టి సడలిపు ఉండదు.

పశ్చిమ బెంగాల్‌లోనూ బ్లాకౌట్ ఉత్తర్వులు ఉపసంహరింపబడ్డాయి. ఇతర పౌరరక్షణ పథకాలు కట్టుదిట్టం చేయబడి అమల్లోనే ఉంటాయి

యుద్ధఖైదీగా జనరల్ కరియప్పకుమారుడు

రావల్పిండి, సెప్టెంబరు 28

భారత ప్రథమ స్వరాజ్య సేనాని జనరల్ కె. యం. కరియప్ప కుమారుడు ఫ్లయిట్ లెఫ్టినెంట్ కె సి. కరియప్ప లాహోరుకు ఆగ్నేయముగా కెమ్ కరన్ రంగంమీదుగా తన జెట్ ఫయిటర్ విమానములో ఎగురుచుండగా పాకిస్తాన్ విమాన విధ్వంసక శతఘ్నిచే కొట్టబడి నిన్న పాక్ అధికారులకు పట్టుబడ్డాడు.

అతను గాయపడ్డాడని అతని ఆరోగ్యంపట్ల జాగ్రత్త చూపుతున్నారని తెలుస్తున్నది.

దేశంలో మొత్తం 8994 గ్రామదానాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 28

దేశములో వివిధ ప్రాంతములలోని 8994 గ్రామాలు గ్రామదానము క్రింద లభించినట్లు సర్వోదయ వార్తల వల్ల తెలియవచ్చింది.

ఒరిస్సా రాష్ట్రములో అన్నిరాష్ట్రములకంటె ఎక్కువ గ్రామదాన విరాళాలు అనగా 2670 గ్రామాలు ఇవ్వబడ్డాయని, తదుపరి మహారాష్ట్రలో 1155 గ్రామాలు విరాళాలో 1108 గ్రామాలు దానముగా వచ్చాయని తెలియవచ్చింది.

మిగతా రాష్ట్రముల విరాళాలు:

అస్సాం 957, ఆంధ్రప్రదేశ్ 898, మధ్యప్రదేశ్ 469, కేరళ 408, రాజస్థాన్ 378, పశ్చిమ బెంగాల్ 865, మద్రాసు 825, గుజరాత్ 228, ఉత్తర ప్రదేశ్ 182, మైసూరు 58, పంజాబు 6, హిమాచలప్రదేశ్ 4.

యుద్ధవిరమణకు సర్వత్రాహర్షం

అప్రమత్తులమై ఉండాలని పలువురు ప్రముఖుల హెచ్చరిక

మాస్కో, సెప్టెం 28

యుద్ధవిరమణకూ, ఈప్రదేశంలో శాంతిని నెలకొల్పుటకు సోవియటు సహకారాన్ని స్వీకరించుటకు అంగీకరించిన భారతప్రభుత్వదర్శనరపాల ప్రధాని లోసిగిన్, అధ్యక్షుడు మిలోయాన్ రక్షణ మంత్రి మాలినోవిస్కీలు హర్షం ప్రకటించారు.

నిన్నరాత్రి క్రెమ్లిన్ భవనంలో బర్మా అధ్యక్షులు జనరల్ నీవిన్ గౌరవార్థం జరిగిన విందులో కాల్పుల విరమణను అంగీకరించుటలో భారత ప్రధాని చూపిన చొరవనూ, విజ్ఞతనూ లోసిగిన్ కొనియాడుతూ, భారతప్రభుత్వం అనుసరిస్తున్న శాంతి విధానమే కాల్పుల విరమణ సాధనలో సాయపడిందని భారత రాయబారి శ్రీ కౌల్‌తో అన్నారు

ఇదేవిధంగా, పాకిస్తాన్ రాయబారిని కలుసుకొని లోసిగిన్, కాల్పుల విరమణను అంగీకరించిన ఆయూబ్‌కు అభినందనలు తెలుపమన్నారు

సోవియటు సహకారానికి శ్రీ శాస్త్రి కృతజ్ఞత

భారత-పాకిస్తాన్ దేశాల మధ్య సామరస్య సంబంధం నెలకొల్పుటకు సహకరించ సంసిద్ధతను తెలిపిన సోవియట్‌కు ప్రధాని శ్రీ శాస్త్రి కృతజ్ఞత ప్రకటించారు. లోసిగిన్ ఔదార్య ప్రభావమే ఈసహకార ప్రతిపాదనకు కారణమని చెబుతూ, శాంతప్రధాని భారత-పాకిస్తాన్‌లు ఒకనాడైనా మిత్రభావంతో మెలగక తప్పదన్నారు అందుచేత, అట్టి సత్సంబంధాలను నెలకొల్పుటకు ఎవరి సహకారాన్ని తొలగదోయలేమని లోకసభలో ప్రకటించారు.

జనరల్ అసెంబ్లీ సమావేశం జరుగుతూవుండటం ఆనందదాయకంగా ఉన్నదన్నారు. కాల్పుల విరమణకు అంగీకరించిన ఉభయపక్షాలనూ వీరు అభినందించారు.

భారత శ్రేయస్సుకు అనుగుణమే సాదిఖ్

భద్రతా సమితి తీర్మానం భారత శ్రేయస్సుకు అనుగుణంగానే వున్నదని కాశ్మీరు ముఖ్యమంత్రి సాదిఖ్ ప్రకటించారు. భారతదేశం శాంతినే కోరుతున్నది గనుక, కాల్పులవిరమణకు అంగీకరించిన దన్నారు. కాల్పుల విరమణతో సమస్య పరిష్కారం కాలేదని చెబుతూ సాదిఖ్ మనం అప్రమత్తులమై ఉండవలసిందే నని హెచ్చరించారు,

రక్తపాతం ఆగినందుకు చాగా సంతృప్తి

రక్తపాతాన్ని ఆపింది గనుక కాల్పుల విరమణను ఆహ్వానిస్తున్నానని భారత విద్యామంత్రి భద్రతా సమితి ప్రతినిధి వర్గనాయకులుగా పని చేసిన చగ్లా అన్నారు.

కాల్పుల విరమణ ప్రజల చిత్తశుద్ధ్యానికి నిదర్శనమన్నారు. దేశంలో సంక్షోభం జయలుదేరు తుందని మత కలహాలు రేగుతాయనీ కాశ్మీరులో తిరుగుబాట్లు జరుగుతాయనీ ఆశించిన పాకిస్తాన్ ఆశలు అడియాశలైనాయన్నారు.

కాల్పుల విరమణవల్ల పాకిస్తాన్‌కు దౌత్య స్థాయిలో కూడా ఓటమి సిద్ధించిందన్నారు. దేశం బలంగా లేకపోతే అంత జాతీయంగా పలుకుబడి కూడా తక్కువగా ఉంటుంది గనుక మనమూ మన దేశాన్ని బలపరచుకోవాలని దేశ బలానికి ప్రజల ఐక్యత మూలం గనుక అట్టి ఐక్యతా సాధనకు కృషి చేయాలని శ్రీ చగ్లా అన్నారు.

శ్రీ కామరాజ్ హర్షల

కాల్పుల విరమణకు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ హర్షాన్ని ప్రకటించారు. అధునాతన మారణాయుధధారులైన శత్రుమూకలను నిర్జించిన మన సైనికుల ధైర్యసాహసాలను వీరు ఉగ్గడించారు.

పాకిస్తాన్, చైనాలు భారత దేశం యెడల తమ వైఖరిని మార్చుకొనే వరకూ మనం అప్రమత్తులమై ఉండాలని హెచ్చరించారు. విచక్షణా రహితంగా బాంబులు వేసి పౌరుల ప్రాణాలు గొన్న శత్రుచర్యలను శ్రీ కామరాజ్ నిరసించారు.

శ్రీ రాజాజీ హెచ్చరిక

కాల్పుల విరమణకు తమ హర్షాన్ని ప్రకటిస్తూ, ఉత్తర సరిహద్దులలో ప్రమాదకారిగా తయారైన చైనాను యెదుర్కొనుటకు మనం 20 లక్షల సైన్యాన్ని సన్నద్ధం చేయాలని స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ రాజగోపాలాచారి హెచ్చరించారు.

పశ్చిమ రాజ్యాలతోనూ, ఐరాప్ వంటి ఆసియా రాజ్యాలతోనూ భారతదేశం రక్షణ వొడంబడికలను చేసుకోవాలని కూడా శ్రీ రాజాజీ సూచించారు.

పెలిసైట్‌కు అంగీకరించమని శ్రీ కృష్ణమీనన్

కాల్పుల విరమణ జరిగినందుకుతమ హర్షాన్ని ప్రకటిస్తూ, శ్రీ కృష్ణమీనన్, భారత దేశం కాశ్మీరులో ప్లెబిసైట్‌కు అంగీకరించదని, ప్రస్తుతమున సైన్యాల అధీనంలో వున్న ఆక్రమిత కాశ్మీరు భూభాగాన్ని విడువకూడదనిఅన్నారు.

గత పదిహేడేండ్లుగా కొనసాగుతున్న పాకిస్తాన్ దురాక్రమణను కాశ్మీరంగా అంతం చేయలేకపోతే కాల్పుల విరమణ వొప్పందమువల్ల ఫలితము శూన్యం అన్నారు.

బ్రిటన్ పాకిస్తాన్ అనుకూల వైఖరిని శ్రీ కృష్ణమీనన్ విమర్శించారు కాశ్మీర్ వివాదం అనాతకాలం పరిష్కారం కాకపోవటానికి కారణమే బ్రిటన్ అన్నారు. మన కామన్వెల్తు సంబంధాలను పునరాలోచించుకోవలసిన సమయం వచ్చిందన్నారు.

ఇప్పుడు భారత - పాకిస్తానులను ఒకే గాటన కట్టివేస్తున్న అమెరికా, బ్రిటన్, నెదర్లాండులు 1949 లో కాశ్మీరు భారత దేశాంతర్భాగమని గుర్తించాయి. వీరి మద్దతు, సైనిక వొప్పందాలవల్ల కలిగిన ధీరూ, పాకిస్తానును దుడుకు చర్యలకు ప్రోత్సహించి దని వివరించారు.

శ్రీ నంబూదిరిపాద్ ప్రకటన

కాల్పుల విరమణ ఒప్పందాన్ని తాము ఆహ్వానిస్తున్నామని అతివాద కమ్యూనిస్టు నాయకులు శ్రీ నంబూదిరిపాడ్ ప్రకటించారు ఇది భారత - పాకిస్తాన్ దేశాలమధ్య ఉన్న ప్రధాన సమస్యనూ పరిష్కరింపజాలదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కాశ్మీరు భారత దేశాంతర్భాగమని ఒప్పుకుంటూ, రాజకీయ సమస్యగా కాశ్మీరు మిగిలిందని, దాన్ని శాంతియుతంగా పరిష్కరించాలని, బొంబాయిలో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు.

చైనా దురాక్రమణ ప్రయత్నము మీద మీ అభిప్రాయం ఏమిటని అడిగిన ప్రశ్నకు సమాధానంచెబుతూ, ఉభయ పక్షాలు పట్టువిడుపులతో సంప్రదింపులు జరిపి పరిష్కరించుకోవాలని చెప్పారు.

డివిజనల్ ఫారెస్టు అటవీశాఖాధికారి కార్యాలయము
మహబూబాబాద్

వేలము ప్రకటన

ఇందుమూలముగా అందరకు తెలియ జేయదమేమనగా మహబూబాబాదు అటవీశాఖ యొక్క 1965-66 సంవత్సరము కొంగుకూపులు మరియు ప్లాంటేషన్ ప్లాట్లు వ ఫెల్డు మెటీరియల్ వ తంగేడు చెక్క తేది: 25-9-65 శనివారము ఉదయం 11 గంటలకు మహబూబాబాద్ అటవీశాఖ ఆఫీసు ఆవరణములో బహిరంగముగా వేలము వేయబడును.

డి. వెనెందర్‌రావు
అటవీ శాఖాధికారి,
మహబూబాబాద్

సెంట్రల్ రైల్వే - టెండర్

సికింద్రాబాద్‌లో ఆఫీసు వసతి నిర్మాణమునకై 11-10-1965 మధ్యాహ్నం 18-0 గం. వరకు సికింద్రాబాద్ లోనల్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (కన్

ప్రేక్షకుల కోర్కెపై
రేపే 2-15కు మ్యాట్నీతో పునఃప్రారంభం
రాజేశ్వర్ - సికింద్రాబాద్
ఆటలు: 2.15, 5.45, 9.19
అన్నపూర్ణా వారి అసమాన సాంఘిక చిత్రం
ఇద్దరు మిత్రులు
నిర్మాత: డి. మధుసూధనరావు బి. ఏ. దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు
సంగీతం: ఎస్. రాజేశ్వరరావు
—నవయుగ

ప్రేక్షకుల కోర్కెపై
రేపే 2-15కు మ్యాట్నీతో ప్రారంభం
కమల్ - హైదరాబాద్
ఆటలు: 2.15, 5.45, 9.15
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్:
"ఇల్లరికం"
నిర్మాత: ఎ. వి. సుబ్బారావు దర్శకత్వం: కాతినేని ప్రకాశరావు
—నవయుగ

20వ సంయుక్త వారం
జి. పి. సిప్పీ ఫిలిమ్స్:
మేరెసనమ్
(ఈస్టుమన్‌కలర్)
తా: ఆషాపారేఖ్, విశ్వజిత్, ప్రాణ్, రాజేంద్రనాథ్, ధుమల్, అచలసచదేవ్, నజీర్‌హుసేన్, దేవ్‌కిషన్, ముమ్‌తాజ్.
లిబర్టీ-బషీర్‌బాగ్, హై.
ప్రతిరోజు 3 ఆటలు: 8-15, 6-30, 9-30
—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

నేడే గొప్ప విడుదల
* దేవత * (తెలుగు)
రాహత్‌మహల్ - ముషీరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.
— వాణి రిలీజ్

అంజలి
ప్రతిరోజు
ఉ॥ 10-30కు ప్రత్యేక ఆట
ఆంధీ ఔర్ తుఫాన్
తా॥ దారాసింగ్, ముంతాజ్.
రేట్లు: 40 పైసలు, 80 పైసలు, రు. 1-20, రు. 1-60.

8వ మహత్తర వారం
మహోజ్వల పౌరాణిక గాథా చిత్రం.
ఎ. జి. ఫిలిమ్స్:
* మహాభారత్ *
(ఈస్టుమన్. కలర్)
తా: ప్రదీప్‌కుమార్, పద్మిని, దారాసింగ్, అభిభట్టాచార్య, మన్‌హర్ దేశాయ్, జీవన్.
దర్శకత్వం: బాబూభాయ్‌మిస్త్రీ సంగీతం: చిత్రగుప్త పాటలు: భరత్‌వ్యాస్
ఇప్పుడు మామూలు ఆటలే
అశోక్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-15
మరియు కిరణ్—జంగారెడ్డిగూడెం

నేడే సా॥ 2-30 కు మ్యాట్నీతో ప్రారంభం
షీష్ మహల్ టాకీస్
అమీర్‌పేట
భరణీస్: చండీరాణి తెలుగు
తా: శ్రీమతి. ఎన్. టి. రామారావు, రేలంగి, కిఆర్: వాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు.
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-0, 9-30
—ఉదయశ్రీ రిలీజ్

భారతదేశానికే అనుకూలం

యుద్ధ విరమణవల్ల మన సైన్యాలు వెనుకకు రావనీ శ్రీ ఛాగ్లా వివరణ

బొంబాయి, సెప్టెం 28

కాల్పుల విరమణ జరిగిన తర్వాత యుద్ధ రంగంలోని ఉభయ పక్షాల సైన్యాలు యథాస్థానాలలో ఉంటాయని భారత విద్యా మంత్రి శ్రీఛాగ్లా వివరించారు.

నిన్న బొంబాయిలో పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఈ ప్రాతిపదికపైనే కాల్పుల విరమణకు అంగీకరించామని అన్నారు

భారత భూభాగంలో అక్రమంగా ప్రవేశించిన పాకిస్తాన్ దుండగులను ఉపసంహరించాలని, వీరిని దొంగచాటుగా మన భూభాగంలో ప్రవేశపెట్టిన బాధ్యత తనదేనని పాకిస్తాన్ అంగీకరించాలనీ, ఇకమీదట ఇట్టి అక్రమాలకు ఒడిగట్టనని పాకిస్తాన్ హామీ నివ్వాలని భారత ప్రభుత్వం పట్టుబడుతుందన్నారు.

కాశ్మీర్ భారతదేశాంతర్భాగమే అనేది తిరుగులేని విషయమని చెబుతూ ఉభయ ప్రభుత్వాల మధ్య రాజకీయ చర్చలు జరుగవచ్చన్నారు. క్లైమైట్ సమస్యగాని, సమితి లోగడ చేసిన తీర్మానాల ప్రస్తావనగాని మొన్నటి భద్రతా సమితి తీర్మానంలో ప్రస్తావించబడలేదు గనుక ఈ తీర్మానము భారతదేశానికే అనుకూలముగా ఉన్నదని శ్రీ ఛాగ్లా వివరించారు.

ఉభాటు సూచించిట్లు కాల్పుల విరమణకు భారత ప్రభుత్వం తక్షణమే అంగీకరించింది. కాని చైనా నుండి సహాయం లభిస్తుందని ఆశించిన పాకిస్తాన్ మొదట తొలుత కాల్పుల విరమణకు అంగీకరించలేదు. చివరకు చైనాసహాయం లభించదని స్పష్టమైన తర్వాతనే అయూబ్ కాల్పుల విరమణకు అంగీకరించారని చెప్పారు.

అమెరికా పత్రికలలో టైమ్, న్యూస్‌వీక్ లుతప్ప మిగిలినవన్నీ భారతదేశం యొక్క శక్తిని భావాన్ని ప్రకటించలేదని, కొన్ని సందర్భాలలో మనకు అనుకూలముగానే వున్నాయని అన్నారు.

ఆసియా ఖండంలో చైనా దురాక్రమణను నిర్బంధించగలిగిన దేశము భారతదేశము ఒక్కటేనన్న అభిప్రాయము అమెరికాలో ప్రబలుతున్నదనీ, భారతదేశమే పతనమైనవాడు స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం అంతరిస్తాయని అమెరికా గుర్తించిందని శ్రీ ఛాగ్లా స్పష్టం చేశారు.

ఇకమీద పాకిస్తాన్‌కు ఆయుధ సంపత్తి పంపేముందు అమెరికా పూర్వాపరాలు యోచిస్తుందన్నారు ఒకవేళ పంపినా, పంపే ఆయుధాల నాణ్యాన్ని గూర్చి, పరిమాణాన్ని గూర్చి కూడా యోచిస్తుందన్న విశ్వాసము తమకు కలిగిందన్నారు. ఇక అమెరికా పాకిస్తాన్‌ను నమ్మదనీ, ఈ దేశం యెడల అమెరికాలో అనుమానాలు ప్రబలాయని చెప్పారు

—....

శ్రీకృష్ణ మీనన్ కెయిరో ప్రయాణం

బొంబాయి, సెప్టెం 28

మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఈ వేళ తెల్లవారు జామున 3గంటలకు కైరు దేశపు ఏరిండియా విమానంలో కెయిరోకు వెళ్ళారు. ఆయన కెయిరోలో ప్రెసిడెంట్ నాసరును ఇతర యు.ఏ.ఆర్, నాయకులిన్ని కలిసి మాట్లాడుతారు.

—....

నేచురలిస్టు నవల "పాకుడు రాళ్లు"

ఆవిష్కరణోత్సవములో ప్రశంసలు

హైదరాబాద్, సెప్టెంబరు 28

రాజధాని నగరములోని ఆంధ్ర సారస్వత పరిషత్తు మందిరములో గత వారమందు ప్రఖ్యాత రచయిత శ్రీ రావూరిభరద్వాజ రచించిన "పాకుడు రాళ్లు" నవల ఆవిష్కరణ, అంకితోత్సవాలు జరిగాయి.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖా మాత్యులు శ్రీ యం. ఆర్. అప్పారావు మాట్లాడుతూ సాధారణముగా సాహిత్య సభలకు సాంస్కృతిక సభలకు నేటివలెనే హెచ్చుమంది హాజరైనారు. హైదరాబాద్ నగరములోని సాంస్కృతిక చైతన్యాన్ని స్ఫూర్తి ప్రదం కావించాల్సిందిగా కోరారు.

ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు స్వాగతమిచ్చారు.

గ్రంథావిష్కరణ చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ అడ్వొకేట్ జనరల్ శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం రచయితను అభినందించారు నవలా రచనలోని కష్టనష్టాల్ని వివరించి కాను బహుశాలంకితం నవలారచన ప్రారంభించి అసంపూర్తిగా వదిలివేశానన్నారు.

శ్రీ పి. నారాయణరెడ్డి గ్రంథ ప్రాశస్త్యాన్ని గురించి ఉపన్యసించారు. "సాధారణముగా, కవులుగానీ, నవలా కారులుగానీ, కథకులుగానీ, తమ పుస్తకాలలో తమను కాము ప్రతిబింబితం చేసుకొంటూ ఉంటారు విశ్వనాథవారు వేయిపడగల లోనూ, అడవివారు నారాయణరావులోనూ, అయటపడ్డారు. కానీ, మిత్రులు శ్రీ భరద్వాజ 825 పుటల ఈ గ్రంథంలో యెక్కడా నాకు పట్టుబడ లేదు. ఏ పాత్రలోనూ వారు కనుపించరు. రచయిత ఈ రచనలో శేషంగా తటస్థుడు. సాక్షీభూతంగా కాము ఉంటూ, సినిమారంగములోని తెలుగు నీడలకు దర్పణం పట్టారు అని శ్రీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. కథానాయకుడంటూ లేని ఈ నవలలో కథానాయికఅయిన మంజరి పాత్రపోషణ నాయన వివరించారు.

శ్రీ అడపా రామకృష్ణరావు మాట్లాడుతూ, నవలా ప్రయోజనాన్ని విపులీకరించారు.

"తెలుగు భాషలో ఇటువంటి రచన వెలువడడం నాకు తెలిసి నంతవరకు ఇదే మొదలు అ ఉగ్గడిస్తూ ఆయన మనకు రియలిస్టిక్ రచనలు చాలా ఉన్నాయి కానీ సైకలిస్టిక్ నవలలు యింతవరకూ లేవనీ, యీ కొరతను శ్రీ భరద్వాజ తీర్చారనీ అన్నారు. ఇందులో విశిష్ట పాత్రల చిత్రీకరణలో నున్నది. ఆయా పాత్రలు, ఆటువంటివాతావరణములోగాని మనలేవు. ప్రతిపాత్రా జీవముతో తొణికిసలాడుతూ ఉంటుంది.

ఇది సినిమా రంగములోని తెర వెనుకవ్యవహారాలను చిత్రించిన నవల. సినిమాను గురించిగానీ, సినిమా తారలను గురించిగానీ సద్విమర్శ వచ్చినా, దుర్విమర్శవచ్చినా వాటివెనుక ఏదో రూపములో డబ్బు ప్రసక్తి ఉండక తప్పదనిపిస్తుంది. దాని కారణం ఈ నవల అంతరలముగా పాఠకుని మీద తన ప్రభావాన్ని ప్రసరింప చేస్తుంది రచన అని డాక్టర్ అడపా రామకృష్ణరావు అన్నారు.

కృతిభర్త శ్రీ కొల్లూరు వెంకటేశ్వర్లు తమకూ. రచయితకూ, గల పరిచయాన్ని వివరించారు.

తరువాత రచయితకుబుద్ధరుపస్త్రాలు పట్టుశాలువ బహూకరించారు. ప్రధాన రణకర్త శ్రీ వి కిటి రామకోటేశ్వరరావు. శ్రీ భరద్వాజకు నూతనవస్త్రాలను సమర్పించారు.

రచయిత శ్రీ భరద్వాజ, ఈనవలా రచనకు గల కారణాలు తెలియ పరిచారు.

శ్రీ దేవులపల్లి రామానుజరావు వందనసమర్పణ చేశారు. కుమారి విజోగులమ్మ జాతీయ గీతాలాపనముగా సభ జయప్రదముతో ముగిసి ది.

భారతీయుల ఆస్తులను ఇండోనీషియా జాతీయం చేయలేదు

దుండగులనుండి రక్షించుటే తమ ఉద్దేశ్యమని ఇండోనీషియా చెప్పినట్లు లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెం 22

దుండగులబారినుండి రక్షించుటకే భారతీయుల ఆస్తులను తమ ప్రభుత్వం రక్షణలోకి తీసికొన్నదని ఇండోనీషియా ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తెలిపిందని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ లోకసభలో ప్రకటించారు. భారతీయుల ఆస్తులను జాతీయం చేయాలన్న అభిప్రాయం కూడా తమకు లేదని ఇండోనీషియా ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు.

ఈ విషయాన్ని చర్చించుటకు ఉన్నత స్థాయిలో చర్చలు జరపాలని ప్రభుత్వం ప్రతిపాదించలేదని, ప్రస్తుతము సంప్రదింపులు మన రాయబారి మాత్రమే నరుపుతున్నారని కూడా ఉపమంత్రి వివరించారు

భారతీయుల ఆస్తినిఇండోనీషియా ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నదన్న వార్తలపై సభ్యులు ప్రతిపాదించిన వాయిదాతీర్మానానికి సమాధానం చెబుతూ మంత్రి ఈ విషయాలను చెప్పారు.

యుద్ధ విరమణపై నేడు లోకసభ చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

యుద్ధ విరమణకు సంబంధించిన భద్రతాసమితి తీర్మానాన్ని లోకసభ వారు రేపు చర్చిస్తారు.

కామన్వెల్తు నుండి భారతదేశము వైదొలగాలన్న శ్రీ భగవన్‌ఝా ఆజాద్ అనధికారతీర్మానాన్ని కూడా రేపు లోకసభ చర్చకు గైకొనగలదని తెలిసింది.

నేడు సా॥ 2-30 నుండి
జూపిటర్ పిక్చర్స్:
మనోహర
తా॥ శివాజీగణేశన్, గిరిజ, కన్నాంబ.
జగత్ టాకీస్
సైదాబాద్, హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30

ప్రేక్షకులకు గమనిక
నేటినుండి ఆటలవేళల మార్పు:
2-30, 6-0, 9-30

రీగల్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30

కమల్ - హైదరాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు:
2-30, 6-00, 9-30

ప్రేక్షకులకు గమనిక:
రెండు థియేటర్లలో నేటినుండి ఆటల వేళల మార్పు:
2-30, 6-00, 9-30
రాజలక్ష్మి ప్రొడక్షన్స్: వీరాభిమన్యు
తా॥ ఎన్. టి. రామారావు, శోభన్‌బాబు, కాంచన.

17వ సంయుక్త వారం
ప్రభాత్ - హైదరాబాద్
ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు
రాజరాజేశ్వరి వరంగల్ నిజామాబాద్ నిజామాబాద్

ప్రేక్షకులు ఆటల వేళల మార్పును గమనించండి ఇప్పుడు మామూలు వేళలే
గోకుల్ ఆర్ట్ థియేటర్స్: విశాలహృదయాలు (తెలుగు)
తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, నాగయ్య, హేమలత, రేలంగి, గిరిజ, నాగభూషణం, చలం, మాతనవటి చంద్రకళ.
నిర్మాత: డి. కృష్ణమూర్తి దర్శకత్వం: బి. ఎస్. నారాయణ
సంగీతం: టి. వి. రాజు
6వ సంయుక్త వారం

దిల్‌షాద్ హైదరాబాద్ 2.00, 5.45, 9.15
అంజలి సికింద్రాబాద్ 2.00, 6.00, 9.15
మరియు శ్రీనివాస్—వరంగల్ అశోక్—నిజామాబాద్
—ఈస్టిండియా రిలీజ్

12వ సంయుక్త వారం
వెండితెరపై ఎన్నడూచూడని అత్యుత్తమ వినోదచిత్రం
ఎస్. ముఖర్జీస్: లీడర్ టెక్నికలర్, ఫిల్మాలయ స్కోప్
తా: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, మోతిలాల్.
నిర్మాత: ఎస్. ముఖర్జి దర్శకత్వం: రామ్ ముఖర్జి సంగీతం: నౌషాద్



నౌరంగ్ - హైదరాబాద్
ఇప్పుడు మామూలు వేళలే
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-15
—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

ప్రేక్షకుల కోర్కెపై నేడు సా॥ 3-15 కు పునః ప్రారంభం
లక్ష్మీకాంత్ ప్యారెలాల్ శ్రావ్యమైన సంగీతంతో నిండిన అత్యద్భుత సాహసోపేతగాథాచిత్రం
ఆర్. ఎమ్. ఆర్ట్ ప్రొడక్షన్స్:

ఆయా తుఫాన్
(కొంత ఈస్టుమన్‌కలర్)
తా॥ దారాసింగ్, హెలెన్, ఇందిర, అన్వర్, మారుతి, శ్యామ్‌కుమార్, కింగ్‌కాంగ్.
దర్శకత్వం: మహమ్మద్ హుసేన్ సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారెలాల్
ఇప్పుడు మామూలు ఆటలు:
మనోహర్ - సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-15
—జగన్ పిక్చర్స్ రిలీజ్

ప్రజల కోరికపై తిరిగి నేడే 2-30కు మ్యాట్నీతో పునః ప్రారంభం
జగపతి పిక్చర్స్‌వారి:
* ఆత్మబలం *
(తెలుగు) (న్యూ ప్రింట్)
తా॥ నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, జగ్గయ్య, కన్నాంబ, రమణారెడ్డి, గిరిజ, సూర్యకాంతం, హేమలత, నాగయ్య, గుమ్మడి.
దర్శకత్వం: వి. మధుసూదనరావు నిర్మాత: రాజేంద్రప్రసాద్
సంగీతం: కె. వి. మహాదేవన్

సాగర్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్ సత్యటాకీస్ అల్వాల, బొల్లారం
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
—వాణి రిలీజ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వాణిజ్య & పరిశ్రమల శాఖ
(ఉద్యోగ పథకములు)

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్

దిగువ నుదాహరించిన ప్రదేశములలో టైలరింగ్ & కటింగ్‌లో శిక్షణ పొందుటకై హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరముల నివాసులు (స్త్రీలు, పురుషులు) నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. చౌక్ ప్రాంతం
2. శాలిబండ
3. బస్‌డిపో గౌలిగూడ
4. మలక్‌పేట (పాతది)
5. కేన్సర్ ఆస్పత్రి వద్ద
6. నల్లగుట్ట, సికింద్రాబాద్

అభ్యర్థులకు రాకపోకల ఖర్చులకింద నెలకు రు. 5/- యివ్వబడును.

అభ్యర్థులు దిగువ నిబంధనల తృప్తి పరుచవలెను:-

1. ఏ భాషలోనైన చదువుట వ్రాయుటవచ్చి యుండవలెను.
2. వయఃపరిమితి - 15 నుండి 30 సంవత్సరములు,
3. అభ్యర్థులు అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను మరియు దానిపైన ఇద్దరు స్యూరిటీల సంతకములుచేసి వుండవలెను.

దరఖాస్తులు దిగువ సంతకము చేసినవారికి 30-9-65 సా॥ 5-0 గం॥ లోపు అందజేయవలెను.- ఇతర సమాచారమును అసిస్టెంట్ డైరెక్టరు ఉద్యోగపథకముల కార్యాలయం నుండి పొందవచ్చును.

ఎస్. అజ్మతుల్లా
అసిస్టెంట్ డైరెక్టర్
(ఉద్యోగ పథకములు)

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్

కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్
(ఎమ్ప్లాయ్‌మెంట్ స్కీమ్స్)

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్- (ఆం. ప్ర.)

హుస్సేనిఆలమ్ వద్ద ఇంటి గేటెడ్ శిక్షణకేంద్రమందు ఈ కింద తెలుపబడిన వృత్తులలో శిక్షణపొందుటకుగాను హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరములలోని నివాసులైన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వృత్తి పేరు	శిక్షణ పొందవలసిన వారి సంఖ్య
(1) ప్లంబింగ్ సెక్షన్	30
(2) వైర్‌మన్ మరియు లైన్‌మన్ సెక్షన్	30
(3) పడంగి సెక్షన్	25
(4) కేన్‌వర్కు సెక్షన్	15

2) శిక్షణ పొందుకాలము ఒక సంవత్సరము మరియు ఎన్నికైన అభ్యర్థులకు నెలకు రు. 20/- చొప్పున స్టయిఫండ్ యివ్వబడును.

అభ్యర్థులకు ఉండవలసిన యోగ్యతలు.

1. విద్యాయోగ్యతలు

కనీసము 8 వ తరగతిలో ఉత్తీర్ణులై యుండవలెను.

2. వయస్సు:

15 మరియు 25 సంవత్సరముల మధ్య ఉండవలెను.

3) ఒక అగ్రిమెంట్ బాండ్ అమలుజరుపవలెను. మరియు దానిలో ఇద్దరు జమానతీదార్ల సంతకము ఉండవలెను.

దరఖాస్తులు ఈ కింద సంతకము చేసినవారికి 30-9-1965 తేది సా॥ 5-00 గంటలకు పూర్వము అందునట్లు పంపవలెను. మిగతా వివరములు అసిస్టెంట్ డైరెక్టర్ ఎమ్ప్లాయ్‌మెంట్ స్కీమ్స్ వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

సం॥ యస్. అజ్మతుల్లా
అసిస్టెంట్ డైరెక్టర్
ఎమ్ప్లాయ్‌మెంట్ స్కీమ్స్.

---

8 వ సంయుక్తవారం

తప్పక చూచి ఆనందించండి!

దీపక్-హైదరాబాద్ నటరాజ్-సికింద్రాబాద్

ఇప్పుడు మామూలు ఆటలే

దీపక్ నటరాజ్

2-00, 5-30, 9-00

మరియు రామా-వరంగల్ పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వాణిజ్య, పరిశ్రమల శాఖ
(ఉద్యోగ పథకం)

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ హైదరాబాద్

దిగువ నుదాహరించిన పదవులకు హైదరాబాద్, సికింద్రాబాద్ నివాసుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి:-

టైలరింగ్, కట్టింగ్‌లో శిక్షణకు పథకం
(మహిళలకు ప్రాధాన్యం యివ్వబడును)

	పదవుల సంఖ్య	వేతనపు స్కేల్
1. చీఫ్ ఇన్‌స్ట్రక్టర్:	6	రు. 125-200 మరియు మామూలు అలవెన్సులు

i) విద్యాయోగ్యతలు:
హయ్యర్ సెకండరీ సర్టిఫికెట్ లేక సమానమైన పరీక్ష ప్యాసయి వుండ

ii) సాంకేతిక యోగ్యతలు:
టైలరింగ్ మరియు కట్టింగ్‌లో సాంకేతిక విద్యాశాఖ బోర్డుచే యివ్వబడిన సర్టిఫికెట్ హోల్డర్ లేక ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెయినింగ్ శాఖచే నిర్వహించబడిన కట్టింగ్ అండ్ టైలరింగ్‌లో ఆలిండియా గ్రేడ్ పరీక్షలో ప్యాసు

iii) అనుభవం:
కనీసం ఒక సంవత్సరం బోధనానుభవముతో కట్టింగ్ అండ్ టైలరింగ్ వృత్తిలో కనీసం 5 సంవత్సరముల అనుభవం.

iv) వయఃపరిమితి: 40 సం॥ లోపు.

2. ఇన్‌స్ట్రక్టర్స్:	12	రు. 80-15 మరియు మామూలుఅలవెన్సులు

i) విద్యాయోగ్యతలు:
కనీసం, కొత్త తొమ్మిదవ తరగతి ప్యాసు లేక సమానమైనది.

ii) సాంకేతిక యోగ్యతలు:
టైలరింగ్ మరియు కట్టింగ్‌లో సాంకేతిక విద్యాశాఖ బోర్డుచే యివ్వబడిన సర్టిఫికెట్ హోల్డర్ లేక ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెయినింగ్ శాఖచే నిర్వహించబడిన కట్టింగ్ మరియు టైలరింగ్‌లో ఆలిండియా గ్రేడ్ పరీక్షలో ప్యాసు.

iii) అనుభవం:
కనీసం ఒక సంవత్సరానికి తక్కువ లేనట్టి బోధనానుభవంతో కట్టింగ్ మరియు టైలరింగ్ వృత్తిలో కనీసం 8 సం॥ అనుభవం.

iv) వయఃపరిమితి 40 సం. లోపు.

ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌కు పథకం

8. ప్లంబింగ్ శాఖ:

	పదవుల సంఖ్య	వేతనపు స్కేలు
ఇన్‌స్ట్రక్టర్	1	అన్నికలిపి రు. 125/-
అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్	1	,, రు. 75/-

4. వైర్‌మన్ అండ్ లైన్‌మన్ శాఖ:

అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్	1	అన్నికలిపి రు. 75/-

5. పడంగం శాఖ:

అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్	1	అన్నికలిపి రు 75/-

దరఖాస్తుదార్లు దిగువ యోగ్యతలు కలిగియుండవలెను.

ఇన్‌స్ట్రక్టర్:

సాధారణ విద్యాయోగ్యతలు:
కనీసం కొత్త తొమ్మిదవ తరగతి ప్యాసు,

సాంకేతిక యోగ్యతలు:
రెండు సంవత్సరముల అనుభవముతో పైన పేర్కొన్న వృత్తులలో ఆలిండియా గ్రేడ్ పరీక్షలో ప్యాసు బోధనానుభవంగల వారికి ప్రాధాన్యం.

వయస్సు 40 సం॥ లోపు

అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్స్:

సాధారణ విద్యాయోగ్యతలు.
కనీసం కొత్త తొమ్మిదవ తరగతి ప్యాసు.
సాంకేతిక విద్యాయోగ్యతలు,
ఒక సంవత్సరం అనుభవంతో పైన పేర్కొన్న వృత్తిలో ఆలిండియా గ్రేడ్ పరీక్ష ప్యాసు.
వయస్సు: 40 సం॥ లోపు.

దరఖాస్తులు దిగువ సంతకం చేసినవారికి 30-9-1965 సా॥ 5-00 గం. లోపు అందజేయాలి. ఇతర సమాచారమును అసిస్టెంట్ డైరెక్టర్ ఉద్యోగ పథకముల కార్యాలయంనుండి పొందవచ్చును.

ఎస్. అజ్మతుల్లా,
అసిస్టెంట్ డైరెక్టర్
(ఉద్యోగ పథకములు)

సి. ఐ. బి. "ఏ" క్లాసు గృహాలు
కిరాయదారులకు విక్రయించే నిర్ణయం

హైదరాబాదు, సెప్టెం 23

సి. ఐ. బి. ప్రత్యేక "ఏ" క్లాస్ క్వార్టర్సు గృహస్థుల సంఘపు కార్యదర్శి శ్రీ బి ఎస్. గుప్తా ఆగాపురాలోని "ఏ" క్లాసు క్వార్టర్సు విక్రయవిలువ 10,000 రూపాయలకు మించకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఒక విజ్ఞాపన పత్రమును నివేదించారు.

ప్రస్తుతము ఆగృహములలోనుండు వారిని వారి గృహముల విక్రయధర కిస్తీ పదివేల రూపాయలకంటె చాల ఎక్కువ ఇవ్వవలెనని ప్రభుత్వం కోరుతున్నట్లు తెలుస్తున్నది. కొన్ని గృహముల విషయములో 17,400 19,600 అడుగుతున్నారు.

ఈగృహములలోనివసించు కిరాయిదారులు చెల్లించు కిరాయిలు చాల ఎక్కువ అన్నట్లు సి. ఐ బి సూపరింటెండింగ్ ఇంజనీరుఅభిప్రాయాన్నికూడ వారి విజ్ఞాపనలో సమోదుపరిచారు.

ఈగృహముల జీవిత కాలము 80 సంవత్సరములని సి. ఐ బి. వారు నిర్ణయించినమా వీటిని నిర్మించిన 15 సంవత్సరములకే అనేక మరమ్మత్తులు చేయవలసి వచ్చిందని, గోడలలో చీలిక లేర్పడడము తలుపుల చెక్కలు చిలిపోవడము మొదలగు మరమ్మత్తులు ఏర్పడ్డాయని, కాబట్టి ఈగృహములు కట్టుటకు ఉపయోగించిన పరికరములు ఉత్తమమైనవికావని వారి విజ్ఞాపనలో పేర్కొన్నారు.

ఈగృహముల క్రయమును ప్రస్తుత భూమి ధరలను, పరికరముల విలువను, కిరాయిలను ఆధారముగా చేసుకొని నిర్ణయించారేకాని వీటిని నిర్మించినప్పటిపరిస్థితులను లెక్కలోనికి తీసుకోలేదని కూడా గుర్తింపబడింది. ఉదాహరణకు అప్పటిలో భూమి ధర చదరపు గజము ఒక రూపాయి ఉండగా ప్రస్తుత ధరల ననుసరించి 5 రూపాయలనిర్ణయించారని పేర్కొనబడింది. ఇట్టి గృహములను నిర్మించుటలో ప్రభుత్వముయొక్క ఉద్దేశము మధ్యతరగతి ప్రజలకు అందుబడిలో ఉన్నట్లుగా ఆరోగ్యకరమైనగృహములనుకట్టి వారికివ్వడమే కాని ఈగృహ నిర్మాణముల ద్వారా లాభమును సంపాదించడము కాదన్న విషయమును ముఖ్యమంత్రి జ్ఞప్తికితెస్తూ కాబట్టి ఈగృహములను ప్రభుత్వము నకులాభం గానినష్టముగానిరాకుండ ఉండు ధరలకు ప్రజలకు విక్రయించవలెనని వారి విజ్ఞప్తిలో గుర్తించారు.

మరియు ఈవిక్రయ ద్రవ్యమును కిరాయిదారులు 15 వాయిదాలలోగాక 80 వాయిదాలలో కట్టుటకు అనుజ్ఞ ఇవ్వవలెనని, పూర్తి ద్రవ్యమును చెల్లించి గృహములు కిరాయదారుల సాధీనమగునంతవరకు ఈ గృహములకు అప్పుడప్పుడు అవసరమగు మరమ్మత్తులుఇంటివన్ను ప్రభుత్వమువారే భరించవలెనని కూడా విజ్ఞాపించుకొన్నారు. .....

తొమ్మిది విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు గ్రాంటుల సంఘ ఆమోదం

కొత్తఢిల్లీ, సెప్టెం 23

కొత్తగా తొమ్మిది విశ్వవిద్యాలయాలను ఏర్పరుచుటను అంగీకరిస్తూ విశ్వవిద్యాలయాల గ్రాంటుల సంఘం నిర్ణయించినట్లు భారత విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ భక్తదర్శన లోకసభలో చెల్లడించారు.

ఏర్పరచబోయే విశ్వవిద్యాలయాల వివరాలు:

మద్రాసు రాష్ట్రములో మధుర, ఉత్తరప్రదేశ్‌లో కాన్పూర్, మీరట్, గుజరాత్‌లో సూరత్, భావనగర్, పాండిచ్చేరి, గోవా, ఢిల్లీ (జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం) ఆంధ్రప్రదేశ్‌లో ఒక అనుబంధ విశ్వవిద్యాలయం.

పాండిచ్చేరి, గోవాలలో వాల్గవ పంచవర్షప్రణాళిక కాలంలోనే విశ్వవిద్యాలయాలను ఏర్పరచుటకు గ్రాంటుల సంఘం ఆమోదించిందని కూడా ఉపమంత్రి చెప్పారు.

ఆకాశవాణి సంగీత పోటీ ఫలితాలు

న్యూఢిల్లీ, సెప్టెం 22

వివిధ ఆకాశవాణి కేంద్రాలలో నిర్వహించిన ప్రస్తుతసంవత్సరపుఅంతిమ సంగీత పోటీల ఫలితాలుప్రకటించారు.

కర్నాటక సంగీత పోటీ ఫలితాలు ఇవి. బాలురకు ఉద్దేశించిన శాస్త్రీయ గాత్రసంగీత పోటీలో ప్రథమ ద్వితీయ బహుమతులు ఎవరికీ లభించలేదు బాలికల శాస్త్రీయ గాత్ర సంగీత పోటీలో మద్రాసుకు చెందిన కుమారి ఎస్. రాజేశ్వరికి ప్రథమ బహుమతి బొంబాయికి చెందిన కుమారి హెచ్. మీరాకు ద్వితీయబహుమతి లభించాయి బాలుర సుగమ శాస్త్రీయగాత్ర సంగీతపోటీలో ప్రథమ బహుమతి ఎవరికీ ఇవ్వలేదు. విజయవాడకు చెందిన శ్రీ కె.వి. బ్రహ్మానందమ్‌కు ద్వితీయ బహుమతివచ్చింది బాలికల సుగమ శాస్త్రీయ సంగీత పోటీలో బొంబాయికి చెందిన కుమారి అనూరాధ సత్యమూర్తికి ప్రథమబహుమతి బొంబాయికి చెందిన అమారి కె.మహాలక్ష్మికి ద్వితీయ బహుమతి లభించాయి. సుగమ గాత్ర సంగీతములో ప్రథమబహుమతి చెందిన శ్రీ కె. పి. బ్రహ్మానందమ్‌కు ప్రథమ బహుమతి విజయవాడకు చెందిన శ్రీ ఎస్.పి బాలసుబ్రహ్మణ్యంకు ద్వితీయ బహుమతి వచ్చాయి. ఇదే విధముగా బాలికల పోటీలో మద్రాసుకు చెందిన కుమారి ఎస్. రాజేశ్వరికి మొదటి బహుమతి, త్రివేండ్రంకు చెందిన కుమారి శ్రీ వైర కుమారికి రెండవ బహుమతివచ్చాయి. వాద్య సంగీత పోటీలో (వీణ) కాకినూరుకు చెందిన కుమారి ఎ ఆర్. విజయకు ప్రథమ బహుమతి వయోలిన్ సంగీత పోటీలో విజయవాడకు చెందిన కుమారిదాక్షరమ్మనోరమకు ప్రథమ బహుమతి వచ్చాయి. వేణు వాద్య సంగీత పోటీలో త్రివేండ్రంకు చెందిన శ్రీ కె.ఎస్. గోపాలకృష్ణన్‌కు ప్రథమ బహుమతి మృదంగం పోటీలో బొంబాయికి చెందిన శ్రీ ఎం.ఎస్. శేఖర్‌కు ప్రథమ బహుమతి లభించాయి. బృందగాన పోటీలో ప్రథమ బహుమతి ఎవరికీ రాలేదు బొంబాయికి చెందిన శ్రీ అలమేలు మణి బృందానికి ద్వితీయ బహుమతి లభించింది.

పూంచ్ పట్టణంపై పాకిస్థానీల కాల్పులు

జమ్మూ, సెప్టెం 23

యుద్ధవిరమణ అమలులోకి వచ్చేముందు పాకిస్థాన్ సైనికులు పూంచ్ పట్టణంపై ఫిరంగిగుండ్లను కురిపించి పౌర ఆస్తిపాస్తులకు నష్టాన్ని కలిగించారు. ఈ నష్టపు వివరాలు ఇంకా తెలియరాలేదు.

నేడే మ॥ 12-15కు గొప్ప విడుదల

అత్యద్భుత సాహస కృత్యాలు ఉల్లాసాన్నిచ్చే సన్నివేశాలుగల ఉత్తమ చిత్రం

బ్రాడ్‌వే పిక్చర్స్:

* పంచ్ రతన్ *

కా॥ రణ్‌ధీర్ ప్రవీణ్ చౌదరి, కామాన్, శామ్‌కుమార్, కమల్ మెహరా, హమీద్, అమర్‌నాథ్, రణ్‌ధీర్, ప్రపంచ ఖ్యాతి నార్జించిన మల్లయుద్ధ నిపుణులు: సౌదాగర్ సింగ్, టైగర్ జోగేందర్ సింగ్, వసంత్ సింగ్, భారతీయ చలన చిత్రంలో ప్రథమంగా నటించుచున్న సోని అలెగ్జాండర్ (వెస్టుఇండీస్ సుంది)

దర్శకత్వం: కామాన్ సంగీతం: సర్దార్ మాలిక్

ఒకే పర్యాయం:

ఇప్పుడు మామూలు ఆటలే

బసంత్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

నేడు, రేపు, ఆదివారం 4 ఆటలు:

12-15, 3-30, 6-30, 9-30

—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

నేడే మధ్యాహ్నం 12-30కు గొప్ప విడుదల

వినోదవంతమైన సాహసోపేత కృత్యములతో అంతర్జాతీయ గూఢచారిదళదేసే హత్యలను చూడండి.

ఆకర్షణీయ సెట్టింగులలో హాంగ్‌కాంగ్ దృశ్యాలచూచి ఆనందించండి.

హాంగ్‌కాంగ్ హాట్ హార్బర్

(టెక్నికలర్ అండ్ స్టీరియోరమ) (వయోజనులకు మాత్రమే)

SEE SUPER SECRET AGENT COMBAT ...INTERNATIONAL SPIES! HIS ORDERS SHOOT TO KILL!

ఇప్పుడు మామూలు ఆటలే

జమ్‌ఖుద్ మహల్

హైదరాబాద్ (పూర్తి ఏర్ కండిషన్డు)

నేడు, రేపు, ఆదివారం 4 ఆటలు:

12-30, 3-30, 6-30, 9-30

మరియు ఆకర్షణీయమైన సైడ్‌రీల్స్ చూపించబడుచున్నవి.

ఆటలవేళలలో అడ్వాన్సు బుకింగ్. —హన్స్ పిక్చర్స్ రిలీజ్

1-10-65 శుక్రవారం గొప్ప విడుదల

అలెగ్జాండర్ డూమస్ "ది మ్యాన్ ఇన్ ది ఐరన్ మాస్క్" నవల ఆధారంగా చిత్రీకరించబడిన మహోజ్జ్వల చిత్రం.

హోమి వాడియాస్: * నిషాన్ *

దర్శకత్వం: అస్పి సంగీతం ఉషాఖన్న

తా॥ షేక్ ముఖ్తార్, నజీర్, హెలెన్, హీరాలాల్, ముక్రి, సంజీవ్‌కుమార్.

ప్యాలెస్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

—శారదా ఫిలిమ్స్ ఎక్స్ఛేంజ్ రిలీజ్.

Edida Printed and published by N. Narothm Reddy M. A. for the Golkonda Publications Ltd Golkonda Printing Press, Hyderabad (A. P.)